ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం


నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జనవరి 9, 2026 | సంపుటి - 22 | సంచిక 108 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గ్రీన్‌లాండ్ కోసం అవసరమైతే సైనిక చర్య

• మా వద్ద చాలా అప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా



**వాషింగ్టన్, నినాదం:**
గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుధవారం పేర్కొన్నారు.

6

## ఏకంగా 500 శాతం సుంకాల విధింపునకు రెడీ

• భారత్‌పై పేలనున్న మరో బాంబ్
• బిల్లును సిద్ధం చేసిన అమెరికా




**వాషింగ్టన్, నినాదం:**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

6

## మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

• ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు
• పాక్ రక్షణమంత్రి ఖవాజా ప్రగల్భాలు



**ఇస్లామాబాద్, నినాదం:**
ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడలేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు.

6

## ప్రఖ్యాత పర్యావరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత



**పూనె, నినాదం:**
ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు.

## నలుగురు విద్యార్థుల దుర్మరణం

• మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
• చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు



2

**రంగారెడ్డి, నినాదం:**
రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.

## కృత్రిమ మేధకు కేరాఫ్ అడ్రెస్‌గా హైదరాబాద్

• ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జనవరి 8 (నినాదం):**
కృత్రిమ మేధ సాంకేతికలో దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ పరుగులు పెడుతోందని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. గురువారం నాడు ఆయన హైటెక్ సిటీలో ఎయిడెన్ ఏఐ (Aiden AI) ఇంజనీరింగ్ కేంద్రం విస్తరణ పనులను ప్రారంభించిన సందర్భంగా ప్రసంగించారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎకో సిస్టం వల్ల ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఇవ్వాళ తెలంగాణా వైపు చూస్తున్నాయని ఆయన తెలిపారు. ఎయిడెన్ ఏఐలో ప్రస్తుతం 500 మంది నిపుణులు పనిచేస్తుండగా వచ్చే రెండేళ్లలో మరో 500 మంది ప్రతిభావంతులకు ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. న్యూజెర్సీలోని ప్రిన్స్‌టన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ కృత్రిమ మేధలో నూతన ఆవిష్కరణల ద్వారా ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఏఐని విస్తృత కార్యకలాపాలకు అభివృద్ధి చేసే సంస్థలను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. కార్యక్రమంలో సంస్థ సిఇఒ కిరణ్ వెంట్రప్రగడ, సిఒఒ శ్రీని కమిడి, కవితా మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

2

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

• రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి
• టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు
• అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు.

2



## విశ్వసనీయతే 'నినాదం' ప్రత్యేకత

• అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
• ప్రజాదరణ ఎంతో కృతజ్ఞతనీయం సీఈఓ మోహన్ పూసాల

**హైదరాబాద్, జనవరి 8 (నినాదం):**
వృత్తి విలువలు పాటించటం,విశ్వసనీయత కొనసాగించటమే నినాదం దినపత్రిక ప్రధాన ప్రత్యేకత అని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం ఆయన హైదరాబాదు,బంజారాహిల్స్ లోని తన అధికారిక నివాసంలో నినాదం రంగారెడ్డి జిల్లా 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల్ని వెలికి తీసే క్రమంలో నినాదం ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసే విధానం ఎంతో అభినందనీయమని స్పీకర్ ప్రశంసించారు. సమాజంలో ఎవరికివారు తమ బాధ్యతలు నిర్వర్తిస్తే సమ సమాజ స్థాపన, సాంఘీక న్యాయం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో సమస్య సందర్భం ఏదైనా అందులో వాస్తవాలు తెలియాలంటే నినాదం దినపత్రిక చదవాలనిపిస్తోందని, పత్రికలోని కథనాలు, వార్త శైలి, భాష, యాస తదితర విషయాలు తనను ఎంతో ఆకట్టుకున్నాయని ప్రస్తావించారు. నినాదం పత్రిక తెలంగాణ ప్రజల గుండెచప్పుడు గా ఉంటూ రాష్ట్ర,దేశ రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులకు కీలకం కావాలని ఆకాంక్షించారు. నినాదం పత్రిక ప్రతి అక్షరం ప్రజల పక్షమై ప్రజా సమస్యలు వెలికి తీయడంలో తనదైన శైలిలో నూతన ఒరవడిని సృష్టించి ముందుకెళ్లాలని సూచించారు. పత్రిక విలువలను కాపాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమం విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రతి ఒక్కరి మనసు దోచుకున్న పత్రికగా నినాదం నిలుస్తుందని, ఆ విధంగా ముందుకు సాగాలని కోరారు.

అనంతరం పత్రిక సీఈవో మోహన్ పూసాల మాట్లాడుతూ ఎలాంటి ఆంక్షలు లేని మీడియాగా నినాదం పత్రిక జన్మించిందన్నారు. పత్రిక ప్రారంభమైన తొలిరోజు నుండి ఆవిలువలను పాటిస్తూ ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి నినాదం పయనిస్తోందని స్పష్టం చేసారు.దీనికి ప్రజలు,పాఠకులు,ముఖ్యంగా ప్రకటనల కర్తలు అందించిన సహాయ సాకారాలు కృతజ్ఞతనీయమని గుర్తుచేసారు. వార్త విషయం పత్రిక భాష లిపి యాస సమాచార సేకరణ మొదలగు వాటిల్లో అన్ని ప్రధాన పత్రికలతో పోటీపడుతూ నినాదం ముందుకు సాగి పోతుండడం శుభ సూచికమన్నారు. ప్రజలు,తమ పాఠకులు సైతం నినాదం అందిస్తున్న కథనాలకు నీరాజనాలు పడుతూ అభినందనలు తెలుపుతున్నారని వెల్లడించారు. రాబోయే రోజుల్లో నినాదం పత్రిక మరింత అభివృద్ధి పథంలో ప్రయాణించి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా కృషి చేస్తుందని ధీమా వ్యక్తంచేసారు. కార్యక్రమంలో నినాదం పత్రిక స్టేట్ బ్యూరో కట్టెల మల్లేశం, వికారాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చంద్రశేఖర్, జవహర్ నగర్, రాజేంద్రనగర్ విలేకరులు పందిరి శ్రీనివాసులు, పాతూరి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం



• మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
• ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
• ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
• బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత

## ప్రజాపాలనలో రెండేళ్లలోనే తెలంగాణకు కొత్త దిశ

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది.

2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో వసంతంలోకి అడుగుపెట్టిందని ఈ రెండు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రానికి ఒక స్పష్టమైన కొత్త దిశను చూపిస్తూ అభివృద్ధి–సంక్షేమాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

**హైదరాబాద్, జనవరి 8 (నినాదం):**
"రైజింగ్ రేవంత్ రెడ్డి, రెండేళ్ల పాలనలో పదేళ్ల ప్రగతి" పేరుతో స్పీక్ సంస్థ రూపొందించిన సావనీర్‌ను గురువారం నాడు తన నివాసంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డితో కలసి మంత్రిగారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ...ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ తెలంగాణను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే కాలంలో మరింత వేగంగా అభివృద్ధి, మరింత విస్తృతంగా సంక్షేమం అందేలా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి నిర్ణయంలో ప్రజలే కేంద్రబిందువుగా తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని అన్నారు. పదేళ్లుగా నిర్లక్ష్యం, అవినీతి,

## కువైట్‌లో ఇద్దరు భారతీయులకు మరణశిక్ష

మాదక ద్రవ్యాల సరఫరా కేసులో

**న్యూఢిల్లీ,జనవరి8(నినాదం):**
మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో కువైట్‌లోని ఓ న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మాదకద్రవ్యాలతో పట్టుబడిన ఇద్దరు భారతీయులను దోషులుగా తేల్చి, మరణశిక్ష విధించింది. అయితే, వారిద్దరు భారత్‌లో ఏ ప్రాంతానికి చెందిన వారనే విషయంపై స్పష్టత లేదు. దేశంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించిన కువైట్ అంతర్గత వ్యవహారాల శాఖ ఇటీవల ప్రత్యేక ఆపరేషన్ చేపట్టింది.

2

## ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ

• అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
• ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
• పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
• కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



2

## సుప్రీం ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవాలి

బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు

ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశం




2

## పరకామణి కేసులో చట్టప్రకారం ముందుకెళ్లండి

**అమరావతి, నినాదం:**
పరకామణి కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని.. చట్టప్రకారం ముందుకెళ్లాలని ఏసీబీ డీజీ, సీఐడీకి ఏపీ హైకోర్టు ఆదేశించింది. అలాగే బాధ్యులైన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని టీటీడీ, పోలీసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. టీటీడీ పరకామణి కేసు విచారణ సందర్భంగా గురువారం నాడు ఏపీ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. అలాగే నిందితుడు రవికుమార్‌తో కుమ్మక్కై పరకామణి కేసును.. టీటీడీ, పోలీసులు బలహీన పరిచారని పేర్కొంది. నిందితుడు రవికుమార్‌తోపాటు

## రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు

• సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర
• తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు
• ఎపి ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు
• రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం
• ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు
• మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు

**అమరావతి, నినాదం:**
రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకున్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు.

5





**అమరావతి, నినాదం:**
వైసీపీలా రప్పారప్పా విధానం తమది కాదని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. దౌర్జన్యాలు, బెదిరించడం మన పార్టీ సంస్కృతి కాదని చెప్పారు. క్యాబినెట్ భేటీకి ముందు పలువురు మంత్రులతో ఆయన మాట్లాడారు.

## వైసీపీలా రప్పా రప్పా విధానం మనది కాదు

• ప్రజల తీర్పునకు అనుగుణంగా సేవలు అందించాలి
• సమస్యలను పరిష్కరిస్తూనే.. విమర్శలను తిప్పికొట్టాలి
• మంత్రులతో లోకేశ్ వెల్లడి

5

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, తెలంగాణ
09 జనవరి 2026

# సీఎం కప్ క్రీడలకు దరఖాస్తు చేసుకోవాలి

**గుండాల, జనవరి 8 ( నినాదం ):** యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17 నుంచి ఫిబ్రవరి 14 వరకు నిర్వహించనున్న సీఎం కప్ 2026 పోటీలకు ఆసక్తిగల యువతీ యువకులు ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ బాలరాజు, ఎంఈఓ పార్వతమ్మ గురువారం తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాలుగు దశల్లో పోటీలు జరుగుతాయన్నారు. గ్రామస్థాయిలో ఈ నెల 17 నుంచి 22 వరకు, మండల స్థాయిలో ఈనెల 28 నుంచి 31వరకు, నియోజకవర్గ స్థాయిలో ఫిబ్రవరి 3నుంచి 7వరకు, జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 10నుంచి 14 వరకు పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అసక్తిగల వారు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (ఎస్ఏటీజీ) వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు



**పాలేరు జనవరి 08( నినాదం):** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది.స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని మంగాపురతండా కు చెందిన గుగులోత్ రామారావు (47) అనే వ్యక్తి గురువారం బైక్ పై ఖమ్మం వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు.నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద కు రాగానే ఆటో ఢీకొట్టింది.దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తరలించి. ప్రధమ చికిత్స చేయించారు.మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం తరలించారు.

## సమ్మక్క సారక్క నూతన కమిటీ ఎన్నిక

**ధర్మారం జనవరి 8 (నినాదం):** మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో ఈరోజు సమ్మక్క సారక్క ఈనెల 27 28 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా జాతర నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా ఎల్లాల చొ క్కరెడ్డి ఉపాధ్యక్షులుగా ఆవుల లచ్చయ్య మెంబర్స్ కొడిచెర్ల రాజు చిప్ప నరేష్ చిప్ప రాజు దామర పెల్లి వెంకటేష్ చిన్న ముత్తయ్య దండవేణి వెంకటేష్ సాయిల చిన్న మల్లయ్య అల్లం సంపత్ ఎలువగా బుచ్చయ్య చేపూరి రాజయ్య సత్తయ్య దేవి మల్లేశం రవి ఉట్ల రాజేశం ఇంజపురి బాబు గాజుల శ్రీనివాస్ తదితరులు ఎన్నికయ్యారు.

## ఖబర్దార్ కేటీఆర్.. నోరు అదుపులో పెట్టుకో..

**పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు**



**పాలేరు జనవరి 08(నినాదం):** నిన్న ఖమ్మం జిల్లా పర్యటనలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను పాలేరు నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు తీవ్రంగా ఖండించారు. నువ్వు ఎక్కడో ఎసి రుములలో కుర్చుని,తప్పుడు మాటలు విని ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఖమ్మం జిల్లా ప్రజలు,సహించారు.గ్రామాల అభివృద్ధిలో ముగ్గురు మంత్రులు పోటీ పడి అన్ని రకాలుగా ఖమ్మం జిల్లాను అభివృద్ధి చేస్తున్న విషయం మర్చిపోయి,కమీషన్ల కోసం చేస్తున్నారని చెప్పాడం విడ్డురంగా ఉందన్నారు.మంత్రి వర్గంలో 40 సంవత్సరాల రాజకీయం లో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు పై స్థాయి,హద్దులు దాటి మాట్లాడటం సరికాదని విమర్శించారు.నీకు ఉన్న వయస్సు లో ఆయన్ను అనే స్థాయి నీకు లేదన్నారు.అదేవిధంగా భట్టి విక్రమార్క చేసే అభివృద్ధి ఏంటో ఒక్కసారి గ్రామీణ ప్రాంతాల్లో పోతే తెలుస్తుందన్నారు.పువ్వాడ అజయ్ ఇంట్లోనో,వద్దిరాజు రవిచంద్ర ఇంట్లోనో కుర్చుని మాటలు చేప్పాడం కాదన్నారు.భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి 30 శాతం కమిషన్లు తీసుకుని అభివృద్ధి చేస్తున్నారనేది తీవ్రంగా ఖండించారు,బహిరంగా చర్చకు రావాలని డిమాండు చేశారు..గత పది సంవత్సరాల చేసిన పనుల కంటే ఈ రెండు సంవత్సరాలలో చేసినవి విచారణకు మేము సిద్ధంగా ఉన్నామన్నారు..గ్రామీణ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధిని,సంక్షమాన్ని చూపిస్తం మీరు రాండి,లేకపోతే మీ మనుషులను పంపించండి అని సవాలు చేసారు.

## సీపీఐ ప్రచార జాతలో పాల్గొని జయప్రదం చేయండి

**మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బీ. దత్తు నాయక్**



**మహేశ్వరం, జనవరి 8 (నినాదం) :** భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలో జనవరి 9వ తేదీ నుంచి 12వ తేదీ వరకు మహేశ్వరం కందుకూర్ బాలాపూర్ మండలాలలో 79 గ్రామా, పట్టణలలో ప్రచార జాతను నిర్వహిస్తున్నాము ఈ జాత జనవరి 9వ తారీకు ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది ఈ జాత ప్రారంభానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరవుతున్నారు. అని సిపిఐ మహేశ్వరం నియోజకవర్గ కార్యదర్శి బి దత్తు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బీ దత్తు నాయక్ మాట్లాడుతూ భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 వసంతాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఖమ్మం పట్టణంలో జనవరి 18న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. భారతదేశంలో సిపిఐ ఏర్పడిన తర్వాత రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని ఆయన అన్నారు. నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసి నిజాం సంస్థానాన్ని ప్రజాస్వామ్య పరిపాలన కోసం అశువులు బాపిన వీరులు ఎందరో కమ్యూనిస్టులే అని ఆయన తెలిపారు బాంచను దొర నీ కాళ్లు మొక్కుతా అని పిలిచే కాలము నుండి తలెత్తుకొని తిరిగే కాలం వైపు సమాజం నడిచింది, అంటే అది కమ్యూనిస్టు పార్టీ పోరాటాల ఫలితమే అని ఆయన అన్నారు. జాతీయ ఉద్యమంలో సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని నాటినుండి నేటి వరకు దేశవ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలకు ప్రజా పోరాటాలకు సిపిఐ పార్టీ నాయకత్వం నిర్వహించిందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరిగే ప్రచార యాత్రను పార్టీ శ్రేణులు సానుభూతిపరులు కార్మిక నాయకులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని పిలుపునిస్తున్నాను.

# సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం):** దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్న సదరం శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న దివ్యాంగుల నిర్ధారణ సదరం శిబిరాన్ని ఆకస్మికంగా సందర్శించి శిబిరం నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సదరం శిబిరానికి హాజరయ్యే దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, సదరం ధ్రువీకరణ పత్రాల జారీలో పారదర్శకంగా వ్యవహరించాలని, అర్హత కలిగిన దివ్యాంగులకు ధ్రువపత్రాలను అందించాలన్నారు. సదరం శిబిరానికి వచ్చే దివ్యాంగులు, వారి సహాయకులకు త్రాగునీరు, నీడ, కూర్చునేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, మీ సేవా కేంద్రంలో స్లాట్ బుక్ చేసుకున్న వారికి ఆలస్యం కాకుండా నిర్ణీత సమయంలోనే పరీక్షలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి వైద్యులకు పలు సూచనలు చేశారు. వివిధ అనారోగ్య సమస్యలపై ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలు అందుబాటులో ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, ఆసుపత్రి ఆర్ఎంఓ, ఎస్ ఓ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల వీడియోగ్రఫీ పనులు స్థానికులకే ఇవ్వాలి



**కోదాడ,జనవరి 8(నినాదం):** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా వీడియోగ్రఫీ బాధ్యతలను కోదాడ పట్టణానికి చెందిన వీడియోగ్రాఫర్లకు ఇవ్వాలని ది కోదాడ ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు కోరారు. గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు వనపర్తి వర్మ ఆధ్వర్యంలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవిలకు వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ కు బాధ్యతలు అప్పగించడంతో నైపుణ్యం ఉన్న వారిచే ప్రతి వార్డులోనూ, పోలింగ్ కేంద్రాల వద్ద వీడియో కవరేజ్ చేసేందుకు తమ సభ్యులు సిద్ధంగా ఉన్నారని వివరించారు. కొంతమంది పైరవీలు చేసుకునే వ్యక్తులకు అప్పగిస్తే నైపుణ్యం లేని వ్యక్తులచే సరిగా పనిచేయని కెమెరాలు తెచ్చి బాధ్యత లేనట్టుగా వ్యవహరిస్తారని వారి దృష్టికి తీసుకువెళ్లారు. అసోసియేషన్ సేవలు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో కమిషనర్ నిబంధనల మేరకు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి స్వామి, ఉపాధ్యక్షులు వనం ప్రభాకర్, శ్యామల సైదులు, సంఘ సభ్యులు ఎస్ఎస్ శ్రీను, అశోక్, సైదులు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ ఈఈ ఈ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



**కోదాడ,జనవరి8(నినాదం):** కోదాడ పట్టణం కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా గురువారం బీటెక్ ఈఈఈ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు టీజీ ట్రాన్సకో విద్యుత్ ట్రాన్సమిషన్ కు సంబంధించిన స్టెప్స్ ని , విద్యుత్ ప్రాధాన్యత గురించి అసిస్టెంట్ ఇంజనీర్ విద్యార్థులకు వివరించారు .ఈ విజిట్ లో కళాశాల సీనియర్ అధ్యాపకులు రామకృష్ణ, మౌనిక, విద్యార్థులు పాల్గొన్న రు .ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పపెరుమాళ్ళ పల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు,విభాగాధిపతి డాక్టర్ శివాజీ పాల్గొన్నారు.

# మండలంలో ఎమ్మెల్యే జారె విస్తృత పర్యటన



**దమ్మపేట, జనవరి 8(నినాదం):** మండలంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ గురువారం విస్తృతంగా పర్యటించారు. ఈ దిశలో గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మ పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం బాలరాజుగూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. అలాగే పట్వారిగూడెం ప్రధాన సెంటర్ నందు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించారు. అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ ను ప్రారంభించారు. విద్యుత్ ప్రమాదంలో మరణించిన అశ్వారావుపేటకు చెందిన జూజం బంగారురావు కుటుంబానికి, అలాగే దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన తంగేళ్ళముడి పోలయ్య కుటుంబానికి రూ 5 లక్షల చొప్పున మొత్తం రూ10 లక్షల ఎక్స్గ్రేషియా చెక్కులను అందజేశారు. ఈ దిశలోనే దమ్మపేట మండలం అక్కినేపల్లి పంచాయతీ వెంకటరాజపురం గ్రామంలో నిర్వహించిన విద్యుత్ ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ అధికారులతో కలిసి కరెంట్ సమస్యల పరిష్కారం మెరుగైన సేవలు ప్రభుత్వ రాయితీలు గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారమిత వరల్డ్ స్కూల్‌లో.. ఘనంగా ముగ్గుల పోటీలు



**కరీంనగర్, జనవరి 8(నినాదం):** ఇందిరా నగర్‌లో వైభవంగా ముగ్గుల పోటీలు: సంప్రదాయాలకు ప్రాణం పోసిన మహిళామణులు అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ఇందిరానగర్ గ్రామ పంచాయతీలోని మహిళలకు ముగ్గుల పోటీలు కన్నుల పండుగగా సాగాయి. గ్రామ సంప్రదాయాలను, కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేడుకకు గ్రామ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అవుదూర్తి రామ్ కిషన్ రెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామపంచాయతీ ప్రాంగణంలో ముగ్గులు రంగురంగుల హరివిల్లును తలపించాయి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పల్లెటూరి సంస్కృతిని కాపాడుకోవడంలో మహిళల పాత్ర అమోఘమని, ఇలాంటి పోటీలు గ్రామస్తుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని కొనియాడారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలలో చైర్మెన్ డా. ఈ.ప్రసాదరావు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మన మూలాలను, సంప్రదాయాలను గౌరవించాలని, ముగ్గుల పోటీల ద్వారా మహిళల్లోని సృజనాత్మకత బయటకు వస్తుందని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్పంచ్ రామ్ కిషన్ రెడ్డి మరియు పారమిత వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. గ్రామంలో నెలకొన్న ఈ పండుగ వాతావరణం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో ఉపసర్పంచ్ పోచయ్య, వార్డు మెంబర్లు, మహిళా సంఘాల సీ.ఏ లు,పారమిత స్కూల్ డైరెక్టర్స్ ప్రసూన , వి.యు.ఎం. ప్రసాద్ గ్రామ పెద్దలు పారమిత స్కూల్ ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీదారులను ఉత్సాహపరిచారు.

## కవితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**మహేశ్వరం, జనవరి 8 (నినాదం)**
నూతన సంవత్సరం (2026) పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షరాలు కవితను మర్యాదపూర్వకంగా కలిసి పూలే బొక్కే అందజేస్తూన్న రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు సల్వా చారి, జనసేన పార్టీ యాకుత్ పురా ఇంచార్జీ సీతారాం నాయక్, జనసేన పార్టీ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం జర్నలిస్ట్ సింగ్, విష్ణు చారి, బద్రి ( జంగయ్య), రమేష్ నాయక్‌కులతో నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన ఆంగ్ల ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు తగట్టుగానే తన పోరాటం ఉంటుందని చెప్పారు. ప్రజాస్వామ్యం పద్ధతిలో నడిచే తమకు అందరూ మద్దతునివ్వాలని ఆమె కోరారు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఉద్యోగ కుల సంఘాలు యూనివర్సిటీల విద్యార్థి నాయకులు కార్మిక సంఘాలు తెలంగాణ ఆస్తిత్వం కోసం పనిచేసే పార్టీ అవసరం ఉంటుందని పేర్కొన్నారు. 19 ఏండ్లు తెలంగాణ సంస్కృతిక వికాసం పునర్జీవం, చరిత్రక వైభవాన్ని కాపాడేందుకు కార్మికులు కర్షకులు వివిధ ప్రజల సంక్షమం కోసం సేవలందించిన తెలంగాణ జాగృతి భవిష్యత్తులో ఇలాంటి రూపాల్లో సేవలు అందించాలని అంశంపై నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు ప్రతి ఇంటికీ చేరాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ విజయం ఖాయం

**కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి**



**కోదాడ,జనవరి 8(నినాదం):** కోదాడ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినంక అనేక సంక్షమ పథకాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని వారు అన్నారు గృహలక్ష్మ గ్యాస్ సబ్సిడీ ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మ రైతులకు సబ్సిడీ రుణాలు ధాన్యం కొనుగోలు బోనస్ అనేక రకాల పథకాలు ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్తుందని రాబోవు రోజుల్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి సహకారంతో మున్సిపాలిటీలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి పనులు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



**కోదాడ,జనవరి 8(నినాదం):** యూనిట్ ఆఫీస్ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని మాంటెసోరి స్కూల్, న్యూ విజన్ స్కూల్, కోదాడ మండలం నల్లబండగూడెంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉదేశిస్తూ మోటార్ వాహనాల ఇన్‌స్పెక్టర్ జిలానీ షేక్ (ఎంవీఐ) మాట్లాడుతూ... హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే నిబంధన, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నియమాలు అలవర్చుకుంటే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫీస్ కోదాడ రవాణా శాఖ సిబ్బంది, జి.ఆర్. చరణ్ (ఏఎంవీఐ), సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హెచ్ఎమ్‌లు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.

శుక్రవారం, తెలంగాణ
09 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# భర్త నిర్లక్ష్యంతో వీధిన పడిన కుటుంబం

### సిటిజన్ యాక్ట్ పేరుతో తమను వేధిస్తున్నారని ఫిర్యాదు

### విలేకరుల సమావేశంలో బాధిత మహిళ ఆవేదన




**ఖమ్మం ప్రతినిధి, జనవరి 8 (నినాదం):** వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని భార్య, పిల్లలను పట్టిం చుకోకుండా రోడ్డుపాలు చేస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఖమ్మం శ్రీనివాస్ నగర్‌కు చెందిన షేక్ కరీమున్నీసా డిమాండ్ చేశారు.గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మా ట్లాడుతూ.. షేక్ ఇబ్రహీంతో తనకు 30 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, తమకు పెళ్లీడుకొచ్చిన కుమారుడు, కుమార్తె ఉన్నారని తెలిపారు.నాభర్త వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని మరో చోట కాపురం పెట్టి తమను పూర్తి గా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వివాహం నాటి నుంచి శ్రీనివాస్ నగర్‌లో భర్తకు వా రసత్వంగా వచ్చిన ఇంట్లోనే పిల్లల తో కలిసి నివాసం ఉంటున్నామని, ఇటీవల కొందరు వ్యక్తులు వచ్చి తమ సామాన్లను బలవంతంగా రోడ్డుపై పడేసి దౌర్జన్యానికి పాల్ప డుతున్నారని ఆరోపించారు. భర్త వేరే మహిళతో కలిసి జీవిస్తున్న సమయంలో తాము ఎక్కడ నివ సించాలంటూ ప్రశ్నించారు.సిటిజ న్ యాక్ట్ పేరుతో తన మామ ఫి ర్యాదు చేసి అధికారులను తప్పు దోవ పట్టిస్తున్నారని, తమ నివాస హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. పో లీసులకు, ఉన్నతాధికారులకు ఫి ర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు న్యాయం జరగలేదని కన్నీటిపర్యం తమయ్యారు.తనను, తన పిల్లల ను రోడ్డుపాలు చేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని జిల్లాకలెక్టర్ తో పాటు సంబంధిత అధికా రుల ను షేక్ కరీమున్నీసావేడుకున్నారు

# టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఫోరం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ





**ఖమ్మం ప్రతినిధి, జనవరి 08(నినాదం):** టీఎన్జీవోస్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర టేబుల్ క్యాలెండర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ సంయుక్తంగా ఆవిష్కరించారు.ఈ క్యాలెండర్‌లో ఉద్యోగులకు ఉపయోగపడే విధం గా పబ్లిక్ హాలిడేస్, ఆప్షనల్ హాలి డేస్ వివరాలనుపొందుపరచడాన్ని అధికారులు అభినందించారు.క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాల యం వైద్య విధాన పరిషత్ కార్యా లయాల్లో టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గుం టుపల్లి శ్రీనివాసరావు ఉద్యోగులకు మెంబర్‌షిప్ అందజేసి, మాట్లాడు తూ ఉద్యోగుల సమస్యల పరిష్కా రంలో టీఎన్జీవోస్ ఎల్లప్పుడూ ముందుంటుందని, మెంబర్‌షిప్ ద్వారా యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని కోరారు.రాష్ట్ర నాయకత్వం ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో నిరంతరం సంప్రదిం పులు జరుపుతోందని, త్వరలోనే పెండింగ్‌లో ఉన్న పిఆర్సి ఇఎహె చ్ఎస్ (హెల్త్ కార్డులు) సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యో గుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరలోనే అనుకూల నిర్ణయాలు వెలువడ తాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో టీఎన్జీవో సెంట్రల్ యూనియన్ కార్యదర్శి జైపాల్, ఫోరం ప్రతినిధు లు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సొసైటీ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం) :** నగరంలోని అర్సపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సొసైటీ సోల్జర్స్ యూత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. 10వ తరగతి విద్యార్థులకు ఇంపార్టెంట్ బిట్ బ్యాంక్ ను అందజేశారు. అదేవిధంగా పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు బహుమానాలను బహుకరించారు.ఈ సందర్భంగా సొసైటీ సోల్జర్స్ యూత్ అధ్యక్షులు మేదరి శేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నిజామాబాద్ నార్త్ మండల ఎంఈవో వెంకట్ నారాయణ మాట్లాడుతూ "స్వామి వివేకానంద భారత దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల విస్తరింప చేశారని నేటి ఆధునిక యువతకు ఆయన ఎంతో ఆదర్శప్రాయుడని,ఆయనను ఆదర్శంగా తీసుకొని మన యొక్క భారతీయ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలని" ఆయన అన్నారు. మరో అతిధి డిస్టిక్ చీఫ్ లీగల్ హెడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రముఖ న్యాయవాది రాజ్ కుమార్ సుబేదార్ మాట్లాడుతూ "ఇనుప కండరాలు,ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగినటువంటి 100 మంది యువకులు నాకిస్తే నేను దేశాన్ని మార్చగలను అని వివేకానంద స్వామి అన్నారు" ఆయన అన్నారు. యువ న్యాయవాది పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ "విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని చరిత్ర తెలుసుకుంటేనే చరిత్రను సృష్టించగలరని మనం అందుకు వివేకానంద చరిత్రను ఆదర్శంగా తీసుకువాలి అని పాటించాలని" ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, యూత్ సభ్యులు వంశీ, పాండు ,సాయి తేజ, చందు విష్ణు ,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

### బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**ఆర్మూర్, జనవరి 8 ( నినాదం) :** తాను నమ్మిన ధర్మం, కర్మ ఫలితం, బాల్కొండ ప్రజల ఆశీర్వాదం, కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల అభిమానం, మిత్రపక్ష పార్టీలలోని కొందరు తనకు జీఎస్టీ కేసులో నిజాయితీగా బయటకు వస్తానని, తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోర్తాడ్‌లో గురువారం ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కార్యకర్తల సమక్షంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత ప్రయోజనాలను, ప్రజలకు చేస్తున్న వ్యక్తిగత సేవను దృష్టిలో పెట్టుకొని తనను అబాసపాలు చేయాలనే దురుద్దేశంతో, జీఎస్టీలో కొంతమంది అధికారులతో కుమ్మక్కై తనను ఇరికించి అప్రతిష్టపాలు చేయాలనుకుని,కథ రెండు మూడు రోజులుగా తనపై జీఎస్టీ విచారణ జరుగుతున్న సందర్భంగా తనకు అండగా నిలిచిన ప్రజానీకానికి, పార్టీ శ్రేణులకు మరోసారి ధన్యవాదాలు తెలియజేశారు. కొంతమంది జీఎస్టీ అధికారుల అత్యుత్సాహం వల్ల, ఒక నేత కుట్ర పూరిత ఫలితంగా, జీఎస్టీ అధికారులకు తప్పుడు సమాచారం అందించి, తనను ఇరికించాలని చూసినప్పటికీ, హైదరాబాద్ జీఎస్టీ అధికారులు ఇచ్చిన సమయానికి



ముందుగానే జీఎస్టీ అధికారుల కార్యాలయానికి వెళ్లి, తనపై జీఎస్టీ అధికారుల అడిగిన ప్రతి ప్రశ్నకు ధైర్యంగా క్లుప్తంగా వివరించడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ తనను రాత్రివేళ అరెస్టు చేయాలని, ప్రయత్నించినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం, మిగతా రాష్ట్రాలలో ఐదు శాతం జీఎస్టీని బస్సుల మీద యధావిధిగా కట్టినప్పటికీ, కాగా వారు మొత్తం మీద 12 శాతం జీఎస్టీ ఒత్తిడి తీసుకువచ్చి, దీనివల్ల 28 కోట్లు ఆధారంగా జీఎస్టీ చెల్లించాలని, తనపై తన సంస్థపై జీఎస్టీ అధికారులు విచారణ చేపట్టారన్నారు.

**వారం రోజుల్లోపు ప్రశాంత్ రెడ్డి చర్చకు రాకుంటే బట్టాపూర్ దొంగగా నామకరణం చేస్తాం..**

వారం రోజుల్లో సంక్రాంతి వరకు ఏ తారీకు నైనా, ఎక్కడైనా, ఏ వేదిక పైన అయినా, ప్రశాంత్ రెడ్డి నిర్ణయించిన సమయానికి తాము చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నామని, ప్రశాంత్ రెడ్డి,సమయం, తేదీ, వేదిక నిర్ణయించి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ చర్చకు ప్రశాంత్ రెడ్డి రాకుంటే భట్టాపూర్ దొంగగా ప్రశాంత్ రెడ్డికి బాల్కొండ నియోజకవర్గం ప్రజల సమక్షంలో నామకరణం చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా ప్రశాంత్ రెడ్డి చిల్లర వేషాలు, దొంగ పనులు, తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి హిత బోధ చేశారు. ఎన్నికల్లో 120 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అతి తక్కువ మెజార్టీతో గెలిచిన, ఇంకా బాల్కొండ నియోజకవర్గ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని, దొంగ పనులు మానుకోవాలని ఆయన సూచించారు. ఆయన సోదరుడు సైతం ఉద్యోగం చేయాల్సి ఉండగా తన మంత్రి అండదండలతో, ప్రస్తుతం తన అన్న ఎమ్మెల్యే హోదాలో ఉండడంతో, ఉద్యోగం చేయకుండా, బాల్కొండ నియోజకవర్గం లోని నాయకులతో కలిసి తిరుగుతూ, అటు ప్రజలను, ఇటు కార్యకర్తలను తప్పుదోవ పట్టిస్తూ, తన అన్న విజయానికి పాటుపడడం సరైనది కాదని, ఇప్పటికైనా ఉద్యోగం వెలగబెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆదివాసులు ఐక్యం కావాలి

- అటవీ కార్యాలయం ముట్టడికి సిద్ధం కావాలి
- రేణుక అక్షర మహిళ మండలి పిలుపు



**మణుగూరు జనవరి 8 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో గిరిజనులంతా ఐక్యం కావాలని, అటవీ శాఖ చేస్తున్న దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తూ కార్యాలయం ముట్టడికి సిద్ధం కావాలని రేణుక అక్షర అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెంసరోజ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రికల వారికి విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె పిలుపునిచ్చారు. ఆదివాసులకు కన్నతల్లి లాంటి అడవి తల్లిని వక్రమార్గంలో నరికి అక్రమానికి రాజమార్గం వేసిన లంచాల అటవీ అధికారులకు బుద్ధి చెప్పేందుకు ఆదివాసి గిరిజనులంతా ఐక్యం కావాలని ఆమె సందర్భంగా పేర్కొన్నారు. పోడు భూముల విషయంలో ఆదివాసులను ముప్పు తిప్పలు పెట్టి ఆదివాసులు భూములలో నివాసం ఏర్పాటు చేసుకుంటే పోడుభూములు అంటూ వేదాలు వల్లించిన అటవీశాఖ అధికారులు పచ్చటి అడవులనే అక్రమార్కుల కు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పోడు భూముల్లో సాగు చేసుకుంటున్నా అమాయకు గిరిజనులను మానసిక శోభకు గురిచేస్తూ అటవీ అధికారులు దౌర్జన్యంపై ఆదివాసులు తిరగబడాలని ఆమె పిలుపునిచ్చారు. గుట్ట మల్లారం అటవీ భూమిలో వేలాది వృక్షలు నరికి ఫోర్ లైన్ రోడ్లు వేసి లక్షల్లో లంచాలు తీసుకున్న అటవీ అధికారులు ప్రాణం కన్నా ఎక్కువ అటవీని ప్రేమించే ఆదివాసులకు ఏజెన్సీ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. ఎవరు మెప్పుకోసం అటవీ అధికారులు వేలాది చెట్లు నరికి రోడ్లు నిర్మించారు, ఇసుక రాంపుల నిర్వాహనకు అధికారులు దారులు తీసి మేలులు చేకూర్చాల్సిన అవసరం ఏమిటని ఆమె ప్రశ్నించారు. వెన్నెల జలపాతం వద్ద పూర్తిస్థాయి సదుపాయాలు కల్పించకుండానే జనాలకు పెద్దగా తెలియని స్వప్న జలపాతానికి దారి అంటూ ప్రజలను పక్కదోవ పట్టించే ఏజెన్సీ నియోజకవర్గాల్లో అమాయకపు ఆదివాసి ప్రజలను అటవీశాఖ అధికారులు మోసం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ దృష్టికి ఇస్తానుసారంగా అడవిని నరికి ఇసుక కోరీలకు రహదారులు కల్పించిన అధికారులపై ఫిర్యాదులు చేయడం జరిగిందని ఆమె ఆరోపించారు. 30 ఎకరాలు ఫారెస్ట్ భూమికి పట్టా చేసిన వైనంపై ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆదివాసులు ఐక్యతతో డివిజనల్ ఫారెస్ట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆమె తెలిపారు. ఖాళీ భూములను నిరుపేద గిరిజనులకు పంచేదాకా నిర్విరామంగా పోరాటం సాగిస్తామని ఆమె హెచ్చరించారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెరగాలి

- చైతన్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కోయడి నర్సింహులు గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం) :** విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెరగాలని ప్రతిదీ అవగాహన చేసుకుని ప్రశ్నించే తత్వాన్ని అలవార్చుకొని హక్కులు, బాధ్యతలను సమానంగా ఆచారించాలని చైతన్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ కోయడి నర్సింహులు గౌడ్ అన్నారు. నగరంలోని పూలాంగ్ లో గల స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత ప్రమాదాలు అలాగే సమాచార హక్కు చట్టంపై చైతన్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ హెడ్మాస్టర్ నాగరాజు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సొసైటీ చైర్మన్ కోయడి నర్సింలు గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ తండ్రి, అన్నదమ్ములకు వాహనం నడిపేటప్పుడు ప్రమాదాలు జరగకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవాలని చెప్పాలన్నారు. అతివేగం, తాగి డ్రైవింగ్ చేయడం సెల్ ఫోన్ మాట్లాడం చేయవద్దని లేనట్లయితే ప్రమాదంలో మరణం, కాళ్ళు చేతులు విరగడం లాంటి అనేక సంఘటనలు జరుగుతాయన్నారు.రోడ్డు ప్రమాదాలులేనీ, అవినీతి



లంచగొండి లేని సమాజాన్ని సాధించాలంటే విద్యార్థులు, యువకుల్లో సామాజిక అంశాలపట్ల అవగాహన, చైతన్యం అవసరం అన్నారు. అందుకే రోడ్డు భద్రత మాసత్సవాల్లో భాగంగా కార్యక్రమం నిరహించామన్నారు. ఆర్.టి ఐ వేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ రాంరాజ్ రాథోడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరాలని భగతసింగ్, అల్లురి సీతారామరాజు లాగ యదగాలని అన్నారు.ప్రతీది ఎదిరించి పోరాడాలన్నారు. సమాచారం హక్కు చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గంగాధర్, స్కూల్ స్టాఫ్ రఫత్, నిఖిత తో పాటు గంగాధర్, అశోక్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవితకు ఉపాధ్యాయులే దిశానిర్దేశకులు

- ఎస్ఐ గోవర్ధన్

**నల్లబెల్లి, జనవరి 8 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా పిల్లలకు సరైన దిశానిర్దేశం చేసే మార్గదర్శకులుగా ఉండాలని నల్లబెల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ గోవర్ధన్ అన్నారు. పీ.ఆర్.టి.యు నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోవర్ధన్ మాట్లాడుతూ, పాఠశాల వయసులో విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాటు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, అలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులు అప్రమత్తంగా వ్యవహరించి వారిని అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంచాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో కౌన్సిలింగ్ అందిస్తూ, వారి సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు చూపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు.ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, తప్పుడు స్నేహాలు వంటి ప్రభావాలకు లోనవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల ప్రవర్తనపై నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యత వంటి అంశాలపై పిల్లల్లో



అవగాహనపెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా పీఆర్‌టీయూ నల్లబెల్లి మండల అధ్యక్షుడు ఉడుత రాజేందర్మాట్లాడుతూ, ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సమాజానికి దిశానిర్దేశం చేసే పాత్రను పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి ,బానోత్ కృష్ణ మాట్లాడుతూ,ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకురావగల శక్తి కలిగి ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్. సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ,పురం బద్రీనాథ్, ,లడే రవీందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు , కందకట్ల నాగరాజు, ఉపాధ్యాయులు, సునీల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ



**మహాదేవపూర్ జనవరి 8, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు టీ షర్టు లు, బెల్టు, టై లను పంపిణీ చేశారు. దాతలు రిటైర్డ్ ఏసిపి దేవదాస్ నాగోల్ విద్యార్థులకు టీ షర్టు, టై, బెల్టులు, డ్రమ్స్, హైదరాబాద్ కు చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగులు శ్రీకాంత్ మాధురి పాఠశాలకు 2 అల్మరాలు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు, దాతలు అందజేసిన వస్తువులను విద్యార్థులకు గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మ, కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు అనిల్ కుమార్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు బాలరాజు, సారంగపాణి, రాజబాబు, దేవేంద్ర, ఇందిరా, భాస్కర్, నజీముద్దీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### భద్రాచలం ఎంవీఐ సంగం వెంకట పుల్లయ్య



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జనవరి08(నినాదం):** రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టాలంటే రవాణా శాఖ అధికారుల చర్యలతో పాటు ప్రజల బాధ్యతాయుతమైన భాగస్వామ్యం అనివార్యమని భద్రాచలం మోటార్ వాహనాల తనిఖీ అధికారి సంగం వెంకట పుల్లయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ఉ 2026లో భాగంగా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయానికి వివిధ సేవల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, వాహనదారులు మరియు సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం చేయాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్ లను గౌరవించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తేనే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమం ప్రజల్లో రోడ్డు భద్రతపై జాగ్రత్తను పెంపొందించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివయ్య, సిబ్బంది భీముడు తదితరులు పాల్గొన్నారు.

**పొల్యూషన్ సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు, బ్లాక్ ఫిల్మ్‌పై స్పెషల్ డ్రైవ్..**

భద్రాచలంలోని కూనవరం రోడ్డులో వాహనాల తనిఖీ కార్యక్రమం (స్పెషల్ డ్రైవ్) నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఒక వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది.వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్లు మోటార్ వాహనాల చట్టం (మోటార్ వెహికిల్ యాక్ట్) ప్రకారం తప్పనిసరిగా ఉండాలని, అలాగే పొల్యూషన్ సర్టిఫికెట్ లేకపోవడం, బ్లాక్ ఫిల్మ్ వినియోగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎం.వి.ఐ. సంగం వెంకట పుల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం వి ఐ బి రాజశేఖర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాదేవపూర్‌లో గ్రామసభ




**మహదేవపూర్ జనవరి 8, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ హసీనాభాను అక్బర్ ఖాన్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని పలు సమస్యలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ,తహసిల్దార్ రామారావు, పంచాయతీ కార్యదర్శి కల్పన, అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి, వ్యవసాయ శాఖ ఏవో, ఏఈఓ, ఉపాధి హామీ జేఈ, యూనియన్ బ్యాంక్ మేనేజర్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వార్డ్ మెంబర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ అధికారుల ప్రజా బాట




**మహాదేవపూర్ జనవరి 8,(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్పూర్ మండలం కుదురుపల్లి లో విద్యుత్తు సమస్యలపై అధికారులు క్షత్ర స్థాయిలో ప్రజా బాట పట్టారు. గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి అధ్యక్షతన గురువారం విద్యుత్తు శాఖ అధికారులు గ్రామంలో విద్యుత్తు లైన్ల సవరణ, గ్రామంలో విద్యుత్తు పోల్స్ ఎక్కడ అవసరం వున్నాయి. తదితర విద్యుత్తు సమస్యల పరిష్కారం కొరకు గ్రామంలో ప్రజా బాట చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సమ్మిరెడ్డి,ఉప సర్పంచ్ యశోద, విద్యుత్తు శాఖ ఏఈ శ్రీకాంత్ అధికారులు, సిబ్బంది,గ్రామ కార్యదర్శి ఇందిరా, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 9
జనవరి 2026


## ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి
### -అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 08.(నినాదం):**
గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరపు బోర్డు పరీక్షల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో కలుపుకొని 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాల్లో 6652 మంది ప్రథమ సంవత్సర, 6473 మంది ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొత్తం కలిపి 13125 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష, జవాబు పత్రాల తరలింపు సమయంలో తగిన భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. ఎప్పటికప్పుడు జిల్లాకు చేరుకున్న పరీక్షల సామాగ్రిని నిర్దేశిత ప్రదేశాలను జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వైద్య సిబ్బంది, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష జరుగుతున్నంతసేపు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో భాగస్వామ్యం అయ్యే అధికారులందరికీ శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి పరుశురాం, డిఈఓ భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 8 (నినాదం) :**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అడిషనల్ కలెక్టర్ కె . సీతారామరావు తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ గెజిటెడ్ క్యాలెండర్ ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడేలా ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు సమన్వయంతో తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు భూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భూక్య పాండు నాయక్, అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేందర్, కోశాధికారి రవికుమార్, వైస్ ప్రెసిడెంట్ స్వప్న, ఆర్గన ఆర్గనైజర్ సెక్రటరీ యాదగిరి, ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ రాంబాబు, పద్మావతి, కల్చరల్ అండ్ స్పోర్ట్స్ సెక్రటరీ మల్సూర్, సభ్యులు ఉమామహేశ్వర్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పాదయాత్ర చేసిన
## అయ్యప్ప స్వాములకు ఘన సన్మానం



**చింతపల్లి, జనవరి 8 (నినాదం) :**
శబరిమలై కొండకు పాదయాత్ర చేసి అయ్యప్ప స్వామి దర్శించుకుని వచ్చిన అయ్యప్ప స్వాములను మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. స్థానిక ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఘనంగా సన్మానం చేశారు. అక్కడి నుంచి స్థానిక షిరిడి సాయి సన్నిధానం వరకు స్వాములు పాదయాత్ర చేశారు. గోశాల లో గోమాతను దర్శించిన అనంతరం సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ్య శబరిమల మహా పాదయాత్ర చేసిన స్వాములను శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఊరే సురేష్, కోశాధికారి కొరివి గిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమిరిశెట్టి వినోద్, మండల బిజెపి అధ్యక్షుడు సముద్రాల నగేష్, వార్డు సభ్యుడు చెట్లపల్లి హరిప్రసాద్, కార్యక్రమంలో గురు స్వాములు భరత్ స్వామి, మహేష్, శివ, రాధాకృష్ణ, శ్రవణ్ ,ఇబ్రహీంపట్నం మాల్ అయ్యప్ప స్వాములు, స్థానిక గురుస్వాములు రాములు, గోవిందు గిరి, రామినీ నగేష్, తడకమళ్ళ శ్రీనివాస్,అయ్యప్ప ట్రస్ట్ సభ్యులు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

### విధులపై నిర్లక్ష్యం వహించిన
## రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ సస్పెండ్
### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 08 (నినాదం):**
విధులలో నిర్లక్ష్యం వహిస్తున్న పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం రికార్డు అసిస్టెంట్ పి.లక్ష్మణ్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పి లక్ష్మణ్ పూర్తి నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహరిస్తున్నారని,ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం,సమయ పాలన పాటించకపోవడం వంటివి గమనించి అనేక సార్లు మెమోలు,శోకస్ నోటీసుల ద్వారా హెచ్చరించినప్పటికీ ఎటువంటి మార్పు చెందకుండా అదే నిర్లక్ష్య ధోరణితో ఉన్నందున రికార్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-అవగాహన, నిబంధనల పాటింపుతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్**

**-సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక.**

**-జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో పాల్గొన్న పోలీస్ కమిషనర్. సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్, జనవరి 08(నినాదం)**
రోడ్డు ప్రమాదాల నివారణ కేవలం పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండి, వాటిని బాధ్యతా యుతంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 'జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం - 2026' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.రోడ్డు భద్రతపై బహుముఖ వ్యూహం:ఈ సందర్భంగా సీపీ మాటా ్లడుతూ, జిల్లాలో రోడ్డు ప్రమాదాల వల్ల జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించేందుకు పోలీసు శాఖ తరపున ఒక 'బహుముఖ వ్యూహాన్ని' అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల మరియు చొప్పదండి వెళ్లే ప్రధాన మార్గాల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని, అక్కడ ప్రత్యేక నిఘా మరియు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.అరైవ్ అలైవ్ డిఫెన్సివ్ డ్రైవింగ్:రాష్ట్ర డీజీపీ ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని జిల్లాలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామని సీపీ తెలిపారు. వాహనదారులు తమ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని అలవరచుకోవాలని, ఇది ప్రమాదాల నుండి రక్షించే తారకమంత్రం వంటిదని ఆయన పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ ధరించకపోవడం మరియు రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి కారణాలే ప్రధానంగా మరణాలకు దారితీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరంఇదే వేదికపై సీపీ గౌష్ ఆలం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి విద్యార్థులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అత్యాశ, భయం మరియు అవగాహనా లేకపోవడం వలన అనేక సైబర్, ఫైనాన్సియల్ ఫ్రాడ్ లు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ప్రతి ఒక్కరూ సైబర్ యోధులుగా మారి తమను తాము కాపాడుకోవాలని కోరారు.ప్రజలు గమనించాల్సిన మోసపూరిత మార్గాలు: ఫిషింగ్ లింకులు, నకిలీ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫర్లు, లోన్ యాప్‌ల వేధింపులు మరియు సోషల్ మీడియా మార్ఫింగ్ ఫోటోల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునిల్, కళాశాల చైర్మన్ రమేష్ రెడ్డి, అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీ లు విజయకుమార్, రమేష్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్ లతో పాటు పోలీస్ అధికారులు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం వ్యక్తిగత సలహాదారుడు వేం.నరేందర్ రెడ్డికి సన్మానం



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 08(నినాదం):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సలహాదారువేశీ.నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ గచ్చిబౌలిలోని వారి నివాసంలో, పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ (ఏ.జి.పి) సీనియర్ న్యాయవాదితాజా మాజీ కౌన్సిలర్ఉప్పు రాజన్న.ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ, పెద్దపల్లి బడుగు,బలహీన వర్గాలఆశ జ్యోతి చింతకుంట విజయ రమణారావు సహకారాలతో,పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాఘవపూర్ లో నూతనంగా నిర్మిస్తున్నటువంటి జిల్లా కోర్టు భవన సముదాయం ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ వ్యక్తిగత సలహాదారు వ్యవహరిస్తున్నవేం.నరేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దపల్లి జిల్లా కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వం తరపునుండి అనుమతులు జారీ చేసినందుకు పెద్దపెల్లి జిల్లా బార్ అసోసియేషన్ తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులులకిడి భాస్కర్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ శిబిరంలో నాలుగవ రోజు ఇంటింటి సర్వే




**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 08 (నినాదం):**
మండలంలోని రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించారు.దీనిలో భాగంగా ఓటు హక్కు లేని వారిని గుర్తించి వారికి ఓటు హక్కు దాని నియమ నిబంధనలు తెలియజేస్తూ దాదాపు 30 మంది పేర్లను నమోదు చేశారు. అదేవిధంగా వృద్ధాప్య, వికలాంగులు,వితంతు పెన్షన్ దారులను 50 మందిని గుర్తించి పేర్లను నమోదు చేశారు.తర్వాత గ్రామంలోని చెత్తను తొలగించి శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం గాయత్రి కళాశాల ప్రిన్సిపల్ జే.రవీందర్ పాల్గొని విద్యార్థులు ఈ నాలుగు రోజులు వారు చేసిన సేవా కార్యక్రమాలు మరియు విద్యార్థులు నేర్చుకున్న, అవగాహన చేసుకున్న విషయాలు వారి అనుభవాలు అడిగి తెలుసుకున్నారు.ప్రిన్సిపాల్ జే రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి దగ్గరగా అన్ని విషయాలు గ్రహించినప్పుడే వారు పరిపక్వత చెందుతారని భవిష్యత్తులో మీరు గ్రామ అభివృద్ధిలో భాగం కావాలని సమాజ సేవ చేసినప్పుడే పరిపూర్ణమైన ఒక శక్తిగా ఎదుగుతారని ప్రతి విద్యార్థి దశ నుండే సమాజసేవ,దేశ సేవకు అంకితమై ఉండాలని నవ సమాజ నిర్మాణానికి పునాదులు వేయాలని భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలు అధిరోహిరోహించాలని తెలియజేశారు.మరియు విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా ఈ శీతాకాల శిబిరం కార్యక్రమానికి అవకాశం కల్పించిన రంగాపూర్ సర్పంచ్ ఉప సర్పంచ్ కు గ్రామస్తులకు జడ్పీహెచ్ఎస్ హెచ్ ఎం పీ.శారద కు ఉపాధ్యాయులకు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం ఏ సమద్ కు ఉపాధ్యాయులు సదానందం ఆమనికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదిన వేడుకలు





**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం)** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిజన్మదినం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో రికార్డ్స్థాయిలో రక్త సేకరణ జరిగింది.రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం యువశక్తిఫౌండేషన్ సమన్వయంతో 482 యూనిట్ల రక్తాన్ని స్వీకరించినట్టు అధికారులుపేర్కొన్నారు.వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పుట్టినరోజు వేడుకలను వనపర్తినియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే మొదటగా ఖిల్లా ఘణపురం మండలం గట్టు కాడిపల్లి శ్రీశ్రీశ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలునిర్వహించారు.అనంతరం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో మండల నాయకులు ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆయన కుటుంబ సమేతంగా కేక్ కోసినాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కుపుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఖిల్లా ఘణపురం మండలం మానాజీపేట గ్రామస్టేజీ వద్ద గ్రామస్తులు ఎమ్మెల్యేకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.కేకును కోసి శుభాకాంక్షలు తెలిపారు.వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్నిఎమ్మెల్యే ప్రారంభించారు.వనపర్తి మండలం చిట్యాల గ్రామ శివారులోని చేయూత అనాధాశ్రమంలో ఆయనవృద్ధులకు భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఇందుకుగాను ఎమ్మెల్యేవృద్ధులకు భోజనాన్ని సరఫరా చేసేందుకు కావలసిన వాహనాన్ని గతంలోనేఅనాదాశ్రమానికి వితరణ చేశారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగాపెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో అనాథ వృద్ధులకు భోజనం పంపిణీకార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం పామిరెడ్డిపల్లి పాఠశాలలోవిద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.అనంతరం వనపర్తివ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల మధ్యన మార్కెట్ యార్డ్ కార్మికుల మధ్యనఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్యే కుటుంబ సమేతంగాహాజరయ్యారు.ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్మికులు కేక్ ను కట్‌చేసి ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వనపర్తిపట్టణంలోని మర్రికుంట లోని బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసినపుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలుతెలిపారు. విద్యార్థులకు తక్షణ అవసరాల కోసం రెండు లక్షల విలువగల డిజిటల్‌బోర్డును తన సొంత నిధులతో ఏర్పాటు చేయిస్తానని చెప్పారు.గిరిజన గురుకుల పాఠశాల అభివృద్ధి కోసం మూడు కోట్లను మంజూరు చేయించామనిచెప్పారు.పాఠశాల అభివృద్ధి కోసం పూర్తిస్థాయిలో దృష్టి సారించామనిఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగానియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రముఖులు,అధికారులు, యువకులు, మహిళలు ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలుతెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వనపర్తి పట్టణంలోని మున్సిపల్ మాజీ చైర్మన్లు, వైస్‌చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, ప్రముఖులు తదితరులుపాల్గొన్నారు

## నిజామాబాద్ వద్దురా - ఇందూర్ ముద్దురా

**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా పేరు తొలగించి ఇందూర్ జిల్లాగా పేరు మార్చాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్నాటి కార్తీక్ డిమాండ్ చేశారు. గురువారం 25వ డివిజన్ నాయకులతో కలిసి పల్నాటి కార్తీక్ ఆధ్వర్యంలో మార్కెండేయ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూనిజాం నిరంకుశ పాలనకు గుర్తుగా ఉన్న నిజామాబాద్ ను ఇందూర్ జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగదీష్, నిరంజన్ చరణ్,రాకేష్, సంతోష్, యోగేష్ సాయి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి
### -మంథని మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి



**మంథని టౌన్ జనవరి 08 (నినాదం):**
క్రీడలు యువకులకు మానసిక ఉల్లాసానిస్తాయని యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని మంథని మాజీ జెడ్పిటిసి సభ్యురాలు మూల సరోజన పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం శ్రీపాద కాలనీలో మెగా క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి కప్ పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడ పట్ల ఆసక్తి పెంపొందించుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని యువకుల్లో ఐకమత్యతకు ఇది ఎంతో దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు. యువతి యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆమె ఆకాంక్షిస్తూ దేశ ప్రతిష్టతకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డ్ మెంబర్ శశి భూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ పాపారావు, మాజీ వార్డ్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పేరవేన లింగయ్య యాదవ్, విద్యార్థి జేఏసీ నాయకులు బెజ్జంకి డిగంబర్, బండారి సమ్మయ్య, అక్కపాక సది, మిడివెల్లి చిన్న తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో అన్నదానం



**మంథని టౌన్ జనవరి 08 (నినాదం):**
మంథని పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పుష్య మాసం గురువారం రోజున ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. పనకంటి మురళీ దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారని ఇప్పటినుండి ప్రతి రెండో గురువారం ఈ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అధ్యక్షురాలు మహావాది జలజ సత్యనారాయణ తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

**మహాదేవపూర్ జనవరి 8, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్మండలం అంబటిపల్లి లో ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి చెందిన సంఘటనచోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం అంబటిపల్లిగ్రామానికి చెందిన వడ్ల వినోద్ తన ట్రాక్టర్ తో పొలంలో వ్యవసాయ పనులునిర్వహిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతోఅక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి
### -సర్పంచ్ అజ్మీరా ధరంసింగ్

**మహాముత్తారం, జనవరి 08(నినాదం):**గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేకదృష్టిపెట్టినట్లుసర్పంచ్ అజ్మీరా ధరంసింగ్ పేర్కొన్నారు. మహాముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభలో పాలకవర్గ సభ్యులతో అంతర్గతరోడ్లు, డ్రైనేజీ వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కారంచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో బోర్లగూడెంలో వార సంతనుప్రారంభించామని, డ్రైనేజీ సమస్యను కూడా పరిష్కారం చూపిస్తామని అన్నారు. కార్యదర్శి శిరిస, నాబార్డ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శేరివీరన్న, ఉప సర్పంచ్ రెడ్డి, వార్డు సభ్యులు ముకులోత్ శ్రీనివాస్, అజ్మీరపావని, కొడారి రాజేందర్, ఆసంపల్లి శైలజ, ఎనుముల అరుణశ్రీ, ఆశోదుల శారద,భీముని అశోక్, కోట రాజయ్య, పెద్ది సమ్మక్క ఉపాధ్యాయులు అంగన్వాడీటీచర్లు పాల్గొన్నారు.

# డాలర్, ఆయిల్‌పై ఆధిపత్య ధోరణి !

సంపాదకీయం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో మార్పు వస్తోంది. డాలర్ ఆధిపత్యానికి గండికొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. చమురుపై పెత్తనాలను సహించడం లేదు. చైనా యెన్, రష్యా రూబుల్స్, భారత్ రూపాయిల్లో వ్యాపారాలకు సమాయత్తం అవుతున్నాయి. మారుతున్న కాలానుగుణంగా వస్తుమార్పిడి పద్ధతిలో వ్యాపారాలకు తెరదీస్తున్నారు. ఆయా దేశాలు ఈ రకమైన ఒప్పందాలకు ముందుకు కదులుతున్న వేళ ఇవన్నీ కూడా అగ్రరాజ్యం అమెరికాకు కంటకింపుగా మారాయి. ఇవన్నీ జరిగితే డాలర్ పతనం అవుతుంది. చమురుపై ఆధిపత్యం పోతుంది. అందుకే అమెరికా పావులు కదిపింది. ప్రపంచ దేశాలను గుప్పిట పెట్టుకునే ప్రయత్నంలో భాగంగా వెనుజులాపై దాడికి తెగించింది. ఆ దేశ అధ్యక్షుడు ముదురోను కిడ్నాప్ చేసి బందీగా తీసుకెళ్లింది. అయితే ఈ ఘటనపై వెనిజులాలో ఎక్కడా వ్యతిరేకత రాలేదు. ఎందుకంటే అక్కడ నిరుద్యోగం తాండవిస్తోంది. వలసలు పెరిగాయి. ఆయిల్ నిల్వలు ఉన్నా ఎదగడానికి లేకుండ ఆపోయింది. చావెజ్ కాలంలో చమురుశుద్ధి రంగంలోకి దిగిన అమెరిక్ ఆయిల్ కంపెనీలను తన్ని తగలేశారు. ఈ కారణంగా అక్కడ తినడానికే తిండి లేకుండా పోయింది. సంచుల్లో కరెన్సీ పట్టుకెళితు సంచెడు కూరగాయులు కూడా దొరకని పరిస్థితి దాపురించింది. అందుకే అమెరికా దాడిని ప్రజలు స్వాగతించారు. ఇకపోతే వెనెజులాతో చైనా వ్యాపారం జోరుగా సాగుతోంది. చైనా యెన్‌లో వ్యాపారం సాగిస్తోంది. ఇది అమెరికాకు గిట్టడం లేదు. చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెంటనే రంగంలోకి దగడం వెనక ఇదే కారణమని అంతర్జాతీయ పరిణామాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఆర్థికంగా ఎదిగిపోతున్న చైనాను కట్టడి చేయడానికి అమెరికా వెనిజులాను ఎరగా చేసుకుందన్న వాదన ఉంది. అందులో భాగంగానే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోపై నార్కో టెర్రరిస్టు అనే అభియోగం మోపి అమెరికా కిడ్నాప్ చేసింది. అమెరికా వెనిజులాలో లభించే చమురు, ఖనిజ నిక్షేపాలను తన ఆధీనంలోకి తీసుకునేందుకు మాత్రమే ఈ దురాక్రమణకు పాల్పడలేదు. గత రెండు దశాబ్దాలుగా లాటిన్ అమెరికాపై చైనా పట్టు పెంచుకుంటోంది. లాటిన్ అమెరికా దేశాలకు చైనా ఆర్థిక సహాయమందిస్తోంది. దక్షిణ అమెరికాపై చైనా పట్టును సడలించడానికే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నారు. ఆర్థిక కోణంలో పరిశీలిస్తే.. వెనిజులాలో లభించే క్రూడాయిల్ ఎక్కువశాతం చైనాకు ఎగుమతి అవుతుంది. ఇదే కాకుండా బొగ్గు, బంగారం, బాక్సైట్, ఐరన్ ఎగుమతులు కూడా రెండు దశాబ్దాల్లో చైనాకు విపరీతంగా వియత్నాం ఎగుమతుల్ని పెంచుకుంది. 2000 సంవత్సరంలో ఒక శాతం కన్నా తక్కువగా ఉన్న ఖనిజ ఎగుమతులు అధికారిక లెక్కల ప్రకారం 2018 నాటికి 28 శాతం మేర వియత్నాం ఎగుమతులు పెరిగాయి. రెండు దశాబ్దాల కాలంలోనే.. లాటిన్ అమెరికా దేశాలకు చైనా రుణాలు ఇవ్వడం కూడా పెరిగింది. 1990ల మధ్యలో వెనిజులా దిగుమతులలో అమెరికా వాటా చాలా సంవత్సరాలు స్థిరంగా 40 శాతం మార్కును దాటింది. 2023లో వెనిజులా దిగుమతుల్లో అమెరికా వాటా కేవలం నాలుగో వంతు మాత్రమే. అయితే అదే కాలలో చైనా వాటా మూడిరట ఒక వంతుగా ఉంది. గత రెండు దశాబ్దాలలో చైనా వాటా పెరిగింది. అమెరికా నుంచి దిగుమతుల వాటా దాదాపు సగానికి తగ్గింది. ఇదే క్రమంలో డాలర్ల నుంచి చైనా యెన్‌ల రూపంలో మారకం సాగుతోంది. వెనిజులాపై ఆంక్షల నేపథ్యంలో ఈ పద్ధతిని చైనా ఎంచుకుంది. ఇది కూడా అమెరికా ఆగ్రహానికి కారణమయ్యింది. చైనా 2001`2023 మధ్యకాలంలో లాటిన్ అమెరికా దేశాలకు చైనా నుంచి పెట్టుబడుల పరంగానూ, సహాయంగానూ, రుణాలు, గ్రాంట్ల రూపంలో మొత్తం 300 బిలియన్ డాలర్లకు పైగా అందించింది. అందులో మూడిరట ఒకవంతు కంటే ఎక్కువ సుమారు 106 బిలియన్ డాలర్లను వెనిజులాలో చైనా పెట్టుబడి పెట్టింది. లాటిన్ అమెరికాలోనే కాకుండా.. వెనిజులా ప్రపంచవ్యాప్తంగా చైనా నుంచి సహాయం పొందుతున్న నాల్గవ అతిపెద్ద దేశం అని ఎయిడ్ డేటా అనే పరిశోధనా ప్రయోగశాల గణాంకాలు చెబుతున్నాయి. వెనిజులా దిగుమతులతో.. చైనా 170కి పైగా ప్రాజెక్టులను నిర్మించుకుంది. వెనిజులాలో చైనా 26 శాతం కంటే ఎక్కువ విద్యుత్, మైనింగ్ ఇతర సంబంధిత పరిశ్రమల వంటి కీలక రంగాల్లో పెట్టుబడి పెట్టినట్లు ఈ గణాంకాలు తెలిపాయి. లాటిన్ అమెరికాలో చైనా ప్రభావాన్ని తగ్గించడానికి, ఓ రకంగా చైనాకు కౌంటర్ ఇవ్వడానికే వెనిజులా అధ్యక్షుడు మదురోని కిడ్నాప్ చేసినట్లు ఈ గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే రష్యా, చైనా, ఇతర ఐరోపా దేశాలు డాలర్ ప్రభావం నుండి బయటపడే ప్రయత్నంలో ఉన్నాయి. ఇవన్‌ఈన గమనించిన ట్రంప త్వరగా చర్య తీసుకోకపోతే మొదటికే ముప్పు వస్తుందని గుర్తించారు. డాలర్‌పైనా, ఆయిల్‌పైనా పట్టు కొనసాగించాలంటే అడ్డుకట్ట వేయాలని నిర్ణయించుకున్నారు. దాని పర్యవసానమే వెనిజులాపై దాడి అని గుర్తించాలి. అలాగే చైనా, భారత్, మెక్సికో తదితర దేశాలపైనా ఆంక్షలు, టారిఫ్‌లు విధిస్తున్నారు. బెదిరిస్తున్నారు. ముఖ్యంగా భారత్ ఆధిపత్యానికి గండి కొట్టేందుకు ర కరకాలుగా ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఉద్యోగులపైనా ఆంక్షలు విధిస్తున్నారు. ఇవన్నీ కూడ అమెరికా పెత్తనం కొనసాగించేందుకే అని ప్రపంచం గుర్తిస్తోంది.

## ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ కన్నుమూత



పూనె,జనవరి8 :
ప్రఖ్యాత పర్యావేరణవేత్త మాధవ్ గాడ్గిల్ (82) కన్నుమూశారు. ఆయన అనారోగ్య సమస్యలతో బాధపడుతూ పూనెలోని తన నివాసంలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు సిద్దార్థ్ గాడ్గిల్ గురువారం వెల్లడించారు. మాధవ్ గాడ్గిల్ పశ్చిమ కనుమల పర్యావరణ ప్రాముఖ్యతకు ఆయన విశేష కృషి చేశారు. ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్ అయిన పశ్చిమ కనుమలలో ఆయన చేసిన కృషికిగాను 2024లో ఐక్యరాజ్యసమితి అత్యున్నత పర్యావరణ గౌరవమైన వార్షిక ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్ అవార్డును బహూకరించింది. ఆయన పర్యావరణానికి సంబంధించి విలువైన సిఫార్సులను అందించారు. అత్యంత సున్నితమైన ప్రాంతాల్లో పర్యావరణానికి నష్టం చేకూర్చకుండా కఠినమైన ఆంక్షలను తన నివేదికలో సిఫార్సు చేశారు. వాటిల్లో కొత్త రోడ్లు లేదా భవన నిర్మాణాల కట్టడాలకు అనుమతించరాదని, నిటారుగా ఉన్న వాలులో అభివృద్ధి చేయరాదని, రాతి తవ్వకాలపై నిషేధం విధించాలని ఆయన సిఫార్సు చేశారు. మాధవ్ గాడ్గిల్ మృతికి మాజీ పర్యావరణశాఖా మంత్రి, కాంగ్రెస సీనియర్ నేత జైరాం రమేశ్ సంతాపం తెలిపారు. 'మాధవ్ గాడ్గిల్ ఒక అత్యున్నతస్థాయి విద్యావేత్త, అవిశ్రాంత క్షేత్ర పరిశోధకుడు, మార్గదర్శక సంస్థ నిర్మాత, గొప్ప సంభాషణకర్త, ప్రజల నెట్‌వర్క్‌లు, ఉద్యమాలను దృఢంగా నమ్మిన వ్యక్తి, ఐదు దశాబ్దాలకు పైగా చాలామందికి స్నేహితుడు, తత్వవేత్త, మార్గదర్శి, గురువు. ఆధునిక శాస్త్రంలో అత్యుత్తమ విశ్వవిద్యాలయాలలో శిక్షణ పొందిన ఆయన జీవవైవిధ్య పరిరక్షణలో ఛాంపియన్‌గా నిలిచారు' అని జైరాం రమేష్ తన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. అలాగే మాధవ్ స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచిపోతారని జైరాం రమేష్ అన్నారు.

# రాయితీ రైతుకా? కంపెనీలకా?



### అన్నదాతకు అందని అంకెల దొంతర!

భారతదేశం లాంటి వ్యవసాయాధారిత దేశంలో 'రైతే రాజు' అన్న నినాదం కేవలం ఎన్నికల వేదికలకే పరిమితమవుతోంది. ప్రతి ఏటా బడ్జెట్ ప్రసంగాల్లోనో, కేబినెట్ భేటీల తర్వాతో వినిపించే 'రాయితీల' ప్రకటనలు వినడానికి వినసొంపుగానే ఉన్నా, క్షేత్రస్థాయిలో రైతు పరిస్థితి మాత్రం 'అరణ్య రోదన'గానే మిగిలిపోతోంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాబోయే రబీ సాగు కాలం కోసం ఎరువులపై 'పోషకాల ఆధారిత రాయితీ'ని భారీగా పెంచుతూ తీసుకున్న నిర్ణయం కూడా ఇందుకు మినహాయింపు ఏమీ కాదు. సుమారు 38 వేల కోట్ల రూపాయలను కేటాయించడం ద్వారా రైతుపై పైసా భారం పడకుండా చూశామని పాలకులు గంభీరంగా చెప్తున్నారు. కానీ, అసలు వాస్తవం ఏమిటంటే, ఈ వేల కోట్ల రూపాయల కేటాయింపులు రైతు పెట్టుబడిని తగ్గించడానికి కాకుండా, ఎరువుల కంపెనీల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటానికే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి.

### గణాంకాల గారడీ.. అసలు నిజం ఇదీ!

ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఈ రబీ కాలంలో ప్రధానంగా డి-అమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువుపై ఇచ్చే రాయితీని గత ఏడాది కంటే సుమారు 36 శాతం పెంచారు. టన్నుకు 21,911 రూపాయల నుండి ఏకంగా 29,805 రూపాయలకు ఈ మొత్తాన్ని పెంచారు. అలాగే భాస్వరం, గంధకం వంటి పోషకాలపై కూడా రాయితీ శాతాన్ని గణనీయంగా పెంచారు. అయితే, ఇక్కడ సామాన్యుడికి కలగని సందేహం ఏమిటంటే, రాయితీ ఇంత భారీగా పెరిగినప్పుడు రైతు కొనే బస్తా ధర కనీసం ఒక్క రూపాయి కూడా ఎందుకు తగ్గలేదు? ఇక్కడే అసలు 'గారడీ' దాగి ఉంది. అంతర్జాతీయ విపణిలో ఎరువుల ముడి సరుకుల ధరలు పెరిగినప్పుడు, ఆ భారం కంపెనీల మీద పడకుండా ప్రభుత్వం ఈ అదనపు రాయితీ మొత్తాన్ని కంపెనీలకే చెల్లిస్తుంది. అంటే రైతుకు గతంలో ఉన్న పాత ధరకే ఎరువులు దొరుకుతాయి తప్ప, అదనంగా ఒక్క రూపాయి కూడా లబ్ధి చేకూరదు.

### కంపెనీల కోసమే రాయితీ వరద?

ప్రభుత్వం ఇచ్చే ఈ భారీ రాయితీ సొమ్ము నేరుగా రైతుల చేతికి అందడం లేదు. ఇది తయారీ మరియు దిగుమతి సంస్థల ఖాతాల్లోకి చేరుతోంది. అంతర్జాతీయంగా ముడి చమురు లేదా వాయువు ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ కంపెనీలు నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీని పెంచుకుంటూ పోతోంది. అంటే, ప్రభుత్వ ఖజానా నుండి విడుదలయ్యే నిధులు నేరుగా కార్పొరేట్ సంస్థల లాభాలను కాపాడుతున్నాయే తప్ప, సామాన్య రైతు ఆర్థిక స్థితిని మెరుగుపరచడం లేదు. రైతుకు కావాల్సింది నాణ్యమైన ఎరువులు తక్కువ ధరకు దొరకడం. కానీ ప్రభుత్వం కేవలం కంపెనీల ఉత్పత్తి వ్యయానికి మరియు రైతు కొనే ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూడ్చడానికే ప్రాధాన్యత ఇస్తోంది. ఇది రైతుకు ఇచ్చే సాయం కాదు, కంపెనీలకు ఇచ్చే 'రక్షణ కవచం' మాత్రమే.

### పెట్టుబడి భారంతో కుదేలవుతున్న సాగు

ఈరోజుల్లో సాగు చేయడం అంటే అగ్నిపరీక్షే. కేవలం ఎరువుల ధర స్థిరంగా ఉంటే సరిపోదు. విత్తనాలు, పురుగుల మందులు, ఇంధన ధరలు మరియు పెరిగిన కూలీల ఖర్చులు రైతు నడ్డి విరుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో ఎరువుల ధరలు తగ్గితే రైతుకు కొంత ఊరట లభించేది. కానీ ప్రభుత్వం 'ధర పెరగకుండా ఆపడమే మా గొప్పతనం' అన్నట్లు వ్యవహరిస్తోంది. అంటే రైతుపై కొత్త భారం పడకుండా చూస్తున్నాం అని చెప్పే పాలకులు, ఉన్న భారాన్ని తగ్గించే ప్రయత్నం చేయడం లేదు. సబ్సిడీ పెరిగిన ప్రతిసారీ ఆ సొమ్ము కంపెనీల ఖాతాలో పడటం వల్ల రైతుకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. ఈ ధోరణి వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరుగుతోంది తప్ప, వ్యవసాయం లాభసాటిగా మారడం లేదు.

### పంపిణీలో లోపాలు.. నల్లబజారు దందా?

రాయితీలు ఎన్ని ఇచ్చినా సాగు సమయంలో ఎరువుల కొరత అనేది శాపంగా మారుతోంది. ప్రభుత్వం కంపెనీలకు వేల కోట్లు చెల్లిస్తున్నా, సరైన సమయానికి రైతుకు ఎరువులు అందడం లేదు. కృత్రిమ కొరత సృష్టించి నల్లబజారులో బస్తాకు రెండు మూడు వందల రూపాయలు అదనంగా వసూలు చేయడం ప్రతి ఏటా జరుగుతున్న బహిరంగ రహస్యం. సబ్సిడీ ఎరువులు పక్కదారి పట్టి ఇతర పరిశ్రమలకు తరలిపోతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రాయితీ పెంచడంపై చూపే శ్రద్ధను, సరఫరా గొలుసును క్రమబద్ధీకరించడంపై లేదా అక్రమ నిల్వలను అరికట్టడంపై పెట్టడం లేదు. దీనివల్ల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అవ్వడమే కాకుండా రైతు మరింత కష్టాల్లోకి నెట్టబడుతున్నాడు.

### నేరుగా రైతు ఖాతాకే సాయం అందాలి

వంట గ్యాస్ రాయితీ తరహాలో, ఎరువుల రాయితీని కూడా నేరుగా రైతు ఖాతాలో వేస్తే (నగదు బదిలీ) ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని నిపుణులు ఎప్పటి నుండో మొత్తుకుంటున్నారు. అలా చేస్తే రైతు తనకు అవసరమైన ఎరువును, తనకు నచ్చిన బ్రాండ్‌ను మార్కెట్ ధరలో కొనుగోలు చేస్తాడు. దీనివల్ల కంపెనీల పెత్తనం తగ్గుతుంది, ప్రభుత్వం ఇచ్చే సాయం నేరుగా రైతుకే అందుతుంది. కానీ ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేయకుండా కంపెనీలకే ప్రాధాన్యత ఇస్తోంది. అలాగే కేవలం రసాయన ఎరువులకే కాకుండా, సేంద్రీయ ఎరువులకు కూడా ప్రోత్సాహం అందించి, భూసార పరీక్షల ఆధారంగా సాగును ప్రోత్సహించాలి. అప్పుడే నేల నిస్సారమవకుండా ఉంటుంది.
కేవలం అంకెల గారడీతో రైతులను నమ్మించడం మానుకోవాలి. ఎరువుల రాయితీ పెంపు అనేది ఒక తాత్కాలిక ఉపశమనం లేదా రాజకీయంగా మైలేజ్ పొందే ప్రయత్నం మాత్రమే. అన్నదాతకు కావాల్సింది ప్రభుత్వ ప్రకటనల్లో ఉండే భారీ లక్షల కోట్ల అంకెలు కాదు, తన పొలంలో తగ్గే పెట్టుబడి వ్యయం మరియు పండిన పంటకు గిట్టుబాటు ధర. "ధర పెరగకపోవడమే లాభం" అని ప్రభుత్వం సరిపెట్టుకోకుండా, "ధర తగ్గించి రైతును ఆదుకోవడమే లక్ష్యం"గా పనిచేయాలి. కంపెనీల సంక్షేమం కంటే సాగు చేసే రైతు సంక్షేమమే పరమావధిగా విధానాలు రూపొందించాలి. అప్పుడే "జై కిసాన్" అనే నినాదానికి గౌరవం లభిస్తుంది. పాలకుల గణాంకాల కంటే, రైతు కళ్లలో కనిపించే అసలైన ఆనందమే దేశ పురోగతికి నిజమైన కొలమానం కావాలి.

**వెంక గారి భూమయ్య**
**సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

### ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు

### ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత

న్యూఢిల్లీ :
ఒక వ్యవస్థీకృత ముఠా నిర్వహిస్తున్న నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గురువారం ఆరు రాష్ట్రాల్లో సోదాలు జరిపింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్, మొతిహరి, పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతా, కేరళలోని ఎర్నాకులం, పండలం, అదూర్ మరియు కోడూర్, తమిళనాడులోని చెన్నై, గుజరాత్‌లోని రాజ్‌కోట్, ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్, ప్రయాగ్‌రాజ్ మరియు లక్నోలోని 15 ప్రదేశాల్లో సోదాలు కొనసాగుతున్నట్లు ఇడి అధికారులు తెలిపారు. భారతీయ రైల్వేలో మొదట ఈ కుంభకోణాన్ని గుర్తించినప్పటికీ, అటవీ, పోస్ట్, ఐటి, హైకోర్టు, ప్రజా ప్రనుల శాఖ, బీహార్ ప్రభుత్వం, ఢల్లీ అభివృద్ధి అథారిటీ, రాజస్థాన్ సెక్రటేరియట్, ఇతర ప్రభుత్వ సంస్థలు సహా 40కి పైగా విభాగాల్లో ఈ స్కామ్ జరిగినట్లు దర్యాప్తులో తేలిందని అన్నారు. ఈ ముఠా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లను అనుకరిస్తూ నకిలీ ఇమెయిల్ ఖాతాలను వినియోగించి మోసపూరిత జాయినింగ్ లెటర్స్ పంపిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా నమ్మించేందుకు రైల్వేలు, ఇతర సంస్థల్లో నియమించిన కొంతమంది బాధితులకు ఈముఠా రెండు నుండి మూడు నెలల వరకు జీతాల చెల్లింపులు కూడా చేశాయని అన్నారు. కో ల్‌కతాలో కొనసాగుతున్న ఇడి దాడులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడులు రాజకీయ ప్రేరేపితమని, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ఐ`ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంలో జరిగిన సోదాల్లో ఇడి అధికారులు టిఎంసి హార్డ్ డిస్క్‌లు, అంతర్గత పత్రాలు, రహస్య డేటాను స్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. జైన్ నేతృత్వంలోని కన్సల్టెన్సీ సంస్థ ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ కార్యాలయంలో కూడా సోదాలు కొనసాగుతున్నాయి. తృణమూల్ కాంగ్రెస్‌కి చెందిన ఐటి సెల్‌ను కూడా ఐ`ప్యాక్ నిర్వహిస్తోంది. అధికార పార్టీ అంతర్గత వ్యూహం, అభ్యర్థుల జాబితాలు, గోప్యమైన డిజిటల్ మెటీరియల్‌ను ఇడి యాక్సెస్ చేసేందుకు యత్నిస్తోందని, ఆ సమాచారానికి, ఆర్థిక దర్యాప్తుతో సంబంధం లేదని అన్నారు. తమ పార్టీ వ్యూహం, ప్రణాళికలకు సంబంధించిన హార్డ్ డిస్క్‌ను తీసుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల అంతర్గత పత్రాలను సేకరించడం ఇడి పనా అని కేంద్రాన్ని నిలదీశారు. ఈ ప్రక్రియ బెదిరింపుగా అభివర్ణించారు. ఇది చట్ట అమలు సంస్థ కాదని, రాజకీయ ప్రతీకారమని అన్నారు. హోంమంత్రి దేశాన్ని రక్షించే వ్యక్తిలా కాకుండా అత్యంత దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.



## గ్రీన్‌లాండ్ కోసం అవసరమైతే సైనిక చర్య

### మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయంటున్న అమెరికా

వాషింగ్టన్ : గ్రీన్‌లాండ్ అమెరికాలో భాగంగా మారాల్సిందేనని డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం స్పష్టం చేసింది. దానిపై నియంత్రణ సాధించేందుకు తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని, వాటిల్లో సైన్యాన్ని ఉపయోగించే అంశం కూడా పరిశీలనలో ఉందని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ బుధవారం పేర్కొన్నారు . గ్రీన్‌ల్యాండ్ వ్యూహాత్మకంగా కీలకమైందని, ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరమని అధ్యక్షుడు భావిస్తున్నారన్నారు. ఆ లక్ష్యం దిశగా ముందుకువెళ్లడానికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను పరిశీలించాలని తన బృందానికి సూచించారని చెప్పారు. వెనిజులా నేత నికోలస్ మదురోను సైనిక ఆపరేషన్ ద్వారా అమెరికా కస్టడీలోకి తీసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి గ్రీన్‌లాండ్ పేరు వార్తల్లో వినిపిస్తోంది. గ్రీన్‌లాండ్ కావాలంటూ ట్రంప్ చేసిన ప్రకటన సంచలనంగా మారింది. దీనిపై 20 రోజుల్లో మాట్లాడతానంటూ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఆయన ప్రభుత్వంలో గతంలో పనిచేసిన కేటీ మిల్లర్ 'త్వరలో ' అనే పోస్టు పెట్టడం కలకలం రేపుతున్నాయి. దీంతో ఈ ద్వీపాన్ని అమెరికా తన నియంత్రణలోకి తీసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే ట్రంప్ వ్యాఖ్యలను ఐరోపా దేశాలు వ్యతిరేకిస్తున్నాయి. వ్యూహాత్మక, ఖనిజాలతో నిండి ఉన్న ఈ ఆర్కిటిక్ ద్వీపంపై హక్కు అక్కడి ప్రజలకే ఉంటుందని ప్రకటించాయి.

## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

### ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ బిల్లును సిద్ధం చేసిన అమెరికా

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్టు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడిరచారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం`బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్`బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# మా యుద్ధ విమానాలకు పెరిగిన గిరాకీ

### ఇక మాకు ఐఎంఎఫ్ రుణం కూడా అక్కర్లేదు

### పాక్ రక్షనమంత్రి ఖవాజా ప్రగల్భాలు

**ఇస్లామాబాద్ :**

ఆపరేషన్ సిందూర్‌తో చావుదెబ్బతిన్నా..పాక్ మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే ఉంది. ప్రగల్భాలతో ప్రపంచాన్ని బురిడీ కొట్టించాలని చూస్తోంది. తాజాగా పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్‌తో యుద్ధం తర్వాత తమ యుద్ధ విమానాలకు ఎక్కడ లేని గిరాకీ వచ్చిందని, అవి హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయన్నారు. ఇకపై తమ ఆర్థిక కష్టాలు తీర్చేందుకు ఐఎంఎఫ్ రుణం కూడా అవసరం ఉండకపోవచ్చని పగటి కలలు కంటున్నారు.
గతేడాది మే నెలలో భారత్‌తో నాలుగు రోజుల పాటు జరిగిన యుద్ధం తర్వాత పాకిస్థాన్‌కు రక్షణ ఆర్డర్లు పెరిగాయి. అవి ఏ స్థాయిలో అంటే.. ఆరు నెలల తర్వాత మాకు అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాల
అవసరం ఉండకపోవచ్చని, పాక్ మిలిటరీ సామర్థ్యాలు ప్రపంచం దృష్టిలో పడ్డాయని ఖవాజా వ్యాఖ్యలు చేశారు. ఖవాజా మాటలకు, పాక్ ప్రభుత్వ చర్యలకు ఏమాత్రం పొంతన లేదు. కుప్పకూలిన ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు ఐఎంఎఫ్ నుంచి కొన్నేళ్లుగా పాకిస్థాన్ నిధులు అర్థిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నిధులు పొందేందుకు గాను ఐఎంఎఫ్ సూచించిన సంస్కరణల్లో భాగంగా పాక్‌కు చెందిన అంతర్జాతీయ విమానయాన సంస్థను అమ్మేందుకు అక్కడి ప్రభుత్వం సిద్ధమైంది. ఇక, 2026`2027 బ్జడెట్‌లో కొన్ని సడలింపులు, సబ్సిడీలు ఇవ్వాలని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అందుకోసం రుణషరతులపై మినహాయింపులు ఇవ్వాలని ఐఎంఎఫ్‌ను కోరుతోందని స్థానిక మీడియా కథనాలు వెల్లడిరచాయి. ఖవాజా చెప్పినట్టుగా పాకిస్థాన్ యుద్ధవిమానాలు జేఎఫ్`17, జే`10కు దొరికిన బయ్యర్లు అజర్‌బైజాన్, లిబియాలు మాత్రమే. బంగ్లాదేశ్ ఇంకా చర్చలు జరుపుతోంది. అయితే, జేఎఫ్`17కు రష్యా, చైనా, ఇటలీ, తుర్కియే, యూకేకు చెందిన పరికరాలను దాయాది అమర్చుతోంది. ఇంజిన్ రష్యాది కాగా.. దాని డిజైనర్, తయారీదారు చైనా. అందులో పాక్ తయారీ పరికరాలు పరిమితంగానే వాడుతున్నారు. దాంతో వాటి అమ్మకాల నుంచి వచ్చే ఆదాయంలో తమ వాటాను ఇతర దేశాలు తీసుకోగా.. షరీఫ్ ప్రభుత్వానికి వచ్చేది అంతంతమాత్రంగానే ఉంటుందని పాక్ రాజకీయ విశ్లేషకులు వెల్లడిరచారు. ఒకవేళ జేఎఫ్`17ను 15 మిలియన్ డాలర్లు, జే`10ను 40 మిలియన్ డాలర్లకు విక్రయించినా.. 2026 ప్రారంభం వరకు ఉన్న 300 బిలియన్ డాలర్ల అప్పులకుప్పను తొలగించుకోగలదా..? అని ప్రశ్నిస్తున్నారు.



నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, తెలంగాణ
09 జనవరి 2026

# చైనా మాంజా విక్రయిస్తే జైలు

## దుగ్గొండి సీఐ సాయి రమణ



**నర్సంపేట జనవరి 8 (నినాదం) :** నిషేధిత చైనా మాంజా అమ్మిన కొని వాడిన జైలు శిక్ష తప్పదని దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజల భద్రత, ఇతర ప్రాణుల పక్షుల రక్షణ దృష్ట్యా చైనా మాంజాపై నిషేధం ఉన్నందున తల్లిదండ్రులు పిల్లలకు చైనా మంజా కొనిపించ వద్దన్నారు. చైనా మాంజా అమ్మిన, కొని వాడిన వారి పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ వేళ దుగ్గొండి సర్కిల్లోని ఖానాపురం, నల్లబెల్లి,దుగ్గొండి మండలాలలో చైనా మాంజాపై పోలీసులు కఠినంగా వ్యవహరించనున్నట్లు స్పష్టం చేశారు. చైనా మాంజా వల్ల పక్షులు, వాహనదారులు తీవ్రంగా గాయపడుతూ ప్రాణాలు కూడా కోల్పోతున్న ఘటనలు అనేకం జరుగుతున్నాయని వివరించారు. చైనా మాంజా విక్రయం, వినియోగంపై సర్కిల్ వ్యాప్తంగా శాంతి భద్రత పోలీసులు, టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రత్యేక నిఘా ఉంచి రౌండ్స్ నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి, ఉత్సవం విషాదం కావద్దని కోరారు. ఎవరైనా చైనా మాంజా అమ్ముతు న్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100 లేదా 87126 85231 కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

# వెల్గటూర్ సర్పంచ్‌కు ఘన సన్మానం



**వెల్గటూర్,జనవరి08(నినాదం):** గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న గ్రామ నూతన సర్పంచ్ బండమీది కవిత గోపి దంపతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ ప్రధానోద్యాయులు నందయ్య,ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందయ్య పాఠశాల అభివృద్ధికి సహకరించాలని నూతన సర్పంచ్ బండమీది కవిత గోపి లను కోరగా.. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము మరియు మండల విద్యాధికారి ప్రభాకర్,సిబ్బంది పాల్గొన్నారు.


# చలో ఇందిరాపార్క్ నిరుద్యోగ కళాకారుల పోస్టర్ ఆవిష్కరణ

## తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలివ్వాలని డిమాండ్



**కాగజ్‌నగర్ జనవరి 8(నినాదం):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నిరుద్యోగ కళాకారుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల జనవరి 20న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద పోరు దీక్ష చేపట్టనున్నట్లు కళాకారులు ప్రకటించారు. గురువారం కాగజ్‌నగర్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద కొమురం భీం జిల్లా నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో చలో ఇందిరాపార్క్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళకారులు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని ఆశించిన కళాకారులకు నేటికీ అన్యాయమే జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారథిలో అర్హులైన ప్రతి కళాకారుడికి ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కళాకారుల కన్నీటిని తుడవడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ పోరు దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డోంగ్రి సంతోష్, జిల్లా అధ్యక్షులు మేడి కార్తీక్, రంటెంకి ప్రభాకర్, దుర్గం సమ్మక్క, కొమురం పవన్ మహబుషి, దుర్గం రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు



**నర్సంపేట జనవరి8 (నినాదం) :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం నర్సంపేట పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సిఐలు, ఎస్సైలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. బైక్ పై ప్రయాణం చేసేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు గులాబీ పువ్వు అందించి పోలీసులు సూచనలు చేశారు.

# నేలకొండపల్లికి చేరిన సీఎం కప్ ర్యాలీ..!




**పాలేరు జనవరి 08( నినాదం):** ఎర్రుపాలెంలో ప్రారంభమైన సీఎం కప్ ర్యాలీ గురువారం నేలకొండపల్లి మండలంకు చేరుకుంది. మండల కేంద్రంలో గ్రామ శివారు నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య,మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. యువత లో క్రీడా నైపుణ్యంను వెలికితీసేందుకు పోటీలు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటలక్ష్మ,ఉప సర్పంచ్ మహేశ్వరరావు. కొడిరెక్క వినోద్,సామాల కోటేశ్వరరావు,సోడేపొంగు ప్రశాంత్,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

## సాధన సమితి అధ్యక్షుడు పరశురాం



**ధర్మారం: జనవరి 08 (నినాదం):** కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో ముద్రించాలని డిమాండ్ చేస్తూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షలు జేరిపోతుల పరుశురాం కోరారు. ఈ సందర్భంగా గురువారం జాతీయ ఉపాధ్యక్షలు బొల్లి స్వామి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీ ఆధ్వర్యంలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న క్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రం ను కలిసి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేశారు, ఆయన వెంటనే స్పందిస్తూ ఆర్బిఐ గవర్నర్. కేంద్ర ఆర్థిక శాఖ వ్యవహారాల మంత్రి కి లేఖ రాయగా. ఇట్టి విషయం అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ కమిటీకి మెయిల్ ద్వారా, రిజిస్టర్ పోస్టు ద్వారా మనకు పంపించారు. ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక వ్యవహారాల శాఖ పరిశీలన చేసి ఇది న్యాయమైన కోరిక అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని తెలిపారు. దీనిని కేంద్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల లో ఉన్న మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు అమలు చేయాల్సిందేనని కోరారు. కానీ ఇంతవరకు కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించడం లేదు. అందువల్ల మార్చి 5న ఢిల్లీ పై దండోరా కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2026న జరిగే అంబేద్కర్ జయంతోత్సవ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ ఈ అంశాన్ని అమలు చేసే విధంగా మాట్లాడి సపోర్టు చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షలు బొల్లి స్వామి,ఎర్రగుంటపల్లి సర్పంచ్ దూడ తిరుపతి,కొత్తూరు మాజీ సర్పంచ్ మద్దెల నరసయ్య.నాయకులు సుంచు మల్లేశం,నేరువట్ల మహేందర్, నేరువట్ల రవి,బొల్లి నందయ్య, పుల్ల కొల్ల లింగమూర్తి, ఇరుగురాల రాజనర్సయ్య, బొల్లి రాజం, సంఘోమ్ రాజ్ కుమార్,తీగుట్ల ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య, భోజనంలో రాజీపడొద్దు



**పాలేరు జనవరి 08( నినాదం):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య.భోజనం అందించటం లో రాజీ పడొద్దని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి సూచించారు. నేలకొండపల్లి మండలం లోని మంగాపురతండా స్థానిక ప్రభుత్వ పాఠశాల లను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం పై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నూరు శాతం హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులను స్వయంగా నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్య బోధన ఎలా ఉందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్య. బోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం,చేయవద్దని సూచించారు. విద్య బోధన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో,బోధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్య, బోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. విద్య బోధన విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు ఇంటి వద్ద తిన్నంతా మాదిరిగానే వారికి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, రాజారాంపేట సొసైటీ మాజీ అధ్యక్షడు బాలాజీ, గోబ్రియా నాయక్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలో అన్న ప్రసన్న కార్యక్రమం



**ధర్మారం జనవరి 8 (నినాదం) :** మండలంలోని పత్తిపాక గ్రామంలో ఈరోజు అంగన్వాడి కేంద్రం 1 లో అన్న ప్రసన్న మరియు అక్షరాభ్యాస కార్యక్రమం గ్రామ సర్పంచ్ మందార శ్రావణి హరీష్ చేతులమీదుగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాందాల శ్రావణి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నో రకాల సదుపాయాలను గర్భవతులకు మరియు చిన్న పిల్లలకు కల్పిస్తుందని ప్రతి ఒక్కరు విధిగా పిల్లలను అంగన్వాడి సెంటర్లో పంపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ బ్లాండిన మాట్లాడుతూ ప్రతి గర్భవతి ఆహార సమతుల్యత పాటించాలని పిల్లలకు ఈ చలికాలంలో నువ్వులు వేరుశనగలు బెల్లం క్యారెట్ పండ్లు పాలు కూరగాయలను ఎక్కువ అందిం చాలని, పిల్లల్లో గర్భవతుల్లో పౌష్టికాహారం అందించినట్లు అవుతుందని తద్వారా ఎముకలు బలంగా ఉండి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు నీలం వరలక్ష్మ, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య జిల్లాల కాంత ఎలుమ దాసరి అంజమ్మ, ఆశ కార్యకర్తలు సరిత, జలజ, గంగవ్వ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్

## ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న వెంకటేశ్వర్లు



**ముదిగొండ, జనవరి 08( నినాదం):** గురువారం జరిగిన తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా కమిటీ సర్వసభ్య సమావేశంలో ముదిగొండ మండలానికి చెందిన జి పి ఓ లు,శీలం వెంకటేశ్వర్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిమట వీరబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపాటి బాలకృష్ణ జిల్లా జాయింట్ సెక్రెటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు వీరికి ముదిగొండ మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం

- ఐదు లక్షల చెక్కు

## అందజేసిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట, జనవరి 8(నినాదం):** విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. ఈ క్రమంలో మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఇటీవల కాలంలో విద్యుత్ ప్రమాదంతో మరణించిన తంగేళ్ళముడి పోలయ్య కుటుంబానికి ప్రభుత్వం నుండి మంజూరైన 5 లక్షల రూపాయల చెక్కును గురువారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి చెక్కును స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలను ఆదుకోవాలనే కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పంతో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరైందని, నిరుపేద కుటుంబాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతాయని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మరణించిన పోలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం హరిజనవాడలో ఇటీవలే మరణించిన కలపాల చింపిరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ మరియు విద్యుత్ శాఖ సిబ్బంది, అధికారులు, పాల్గొన్నారు.

# రోడ్డు నిబంధనలు పాటించాలి

## సీఐ లోడిగ రవీందర్





**గుండాల, జనవరి 8 (నినాదం):** రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా గురువారం గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలేనని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతతో పాటు తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ప్రత్యేకంగా రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. త్రాగి వాహనాలు నడపరాదు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేయరాదు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది. ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం అని అన్నారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులకు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని తెలిపారు. అనంతరం సీఐ రవీందర్ పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులతో కలిసి రోడ్డు భద్రతపై సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ ద్వారా ట్రాఫిక్ నియమాల పాటింపు, రోడ్డు భద్రత ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుండాల పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నామా.. నోరు అదుపులో పెట్టుకోవాలి

## మంత్రులను విమర్శిస్తే సహించేది లేదు

### జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు



**పాలేరు జనవరి 08( నినాదం):** మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు నోరు అదుపులో పెట్టుకోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు సూచించారు. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అభివృద్ధి ని మంత్రులు పరుగులు పెట్టిస్తుంటే కళు ౢండి చూడలేని వాడిగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతున్నారని విమర్శించారు. మంత్రులను అసభ్య పదజాలంతో దూషించటం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థాయి ని మించి మాట్లాడటం మానుకోవాలని అన్నారు. ఎంపీగా ఉండి. నియోజకవర్గంలో ఏం చేశావో ప్రజలకు తెలుసునని అన్నారు. పదేళ్లలో ఇళ్లు నిర్మించలేని చేతకాని ప్రభుత్వం కేసీఆర్ పాలన సాగిందని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఏం చేశావో ప్రజలకు తెలుసునని అన్నారు. పదేళ్లలో ఇళ్లు నిర్మించలేని చేతకాని ప్రభుత్వం కేసీఆర్ పాలన సాగిందని అన్నారు. నిరుపేదలకు లక్షలు ఇళ్ల ను నిర్మించిన ఘనత మంత్రి శ్రీనివాసరెడ్డి ది అన్నారు. అధికారం కోల్పోయిన తరువాత ఏం చేయాలో అర్థం కాక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని అన్నారు. మంత్రుల పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో గుణపాఠం చెప్పిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారటం లేదని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు పాకనాటి కన్నారెడ్డి. తిగుళ్ల భవాని, చెరుకుపల్లి రాజేష్, కొత్తపల్లి ఆనంద్రారావు, చెరుకుపల్లి ఉపేందర్, మేకల ఆర్జున్,వుల్లోజి ప్రభుదాస్ మందడి నాగ శీను పాకనాటి సంగీత తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 9 జనవరి 2026


## మురుగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు



**దమ్మపేట, జనవరి 8(నినాదం):** మండల పరిధిలోని గట్టుగూడెం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో ఎక్కడికక్కడ మురుగు నీరు నిల్వ ఉండి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని ఆ గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీలలో నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో మరుగు నీరు నిల్వ ఉండిపోతుందని, దీంతో పలు రోగాల బారిన పడుతున్నామని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పాలకులు, అధికారులు స్పందించి డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా పారిశుధ్య పనులు చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## చైనా మాంజా వాడకం వల్ల ప్రాణనష్టం





**అశ్వాపురం, జనవరి 08 (నినాదం):** చైనా మాంజా (చైనా మంజదారం) వాడకం వల్ల మనుషులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో చైనా మాంజాపై ప్రభుత్వం విధించిన నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాలని అశ్వాపురం మండల ఎమ్మార్వో స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడు తూ, చైనా మాంజా అత్యంత ప్రమాదకరమై అనేక ప్రమాదాలకు, ప్రాణనష్టాలకు కారణమవుతోందని తెలిపారు. ఈ మాంజా వల్ల ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పక్షులు తీవ్రంగా గాయపడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. చైనా మాంజా విక్రయాలు, వినియోగం పూర్తిగా నిషేధితమని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండల పరిధిలో ఎక్కడైనా చైనా మాంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా, సురక్షితమైన పత్తి మాంజా మాత్రమే ఉపయోగిం చాలని, పండుగలను ఆనందంగా జరుపుకుంటూనే ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా బాధ్యతగా వ్యవహరించాలని ఎమ్మార్వో సూచించారు. చైనా మాంజా వాడకంపై గ్రామ స్థాయిలో అవగాహన కల్పిస్తూ, పోలీసులు, రెవెన్యూ అధికారులు కలిసి ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## క్షేత్ర పర్యటనలో వాగ్దేవి విద్యార్థులు..



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం):** హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాగ్దేవి డిగ్రీ కాలేజీ హుజురాబాద్ బి కామ్ మొదటి సంవత్సరం సి ఏ విద్యార్థులు వారి ప్రాజెక్ట్ వర్క్ లో బాగంగా గురువారం ముల్కనూర్ మహిళా కోఆపరేటివ్ పాల డైరీ ని సందర్శించడం జరిగింది. దినిలో బాగంగా వారు పాల సేకరణ,వాటి శుద్ధి, ప్యాకింగ్ , సరఫరా గురించి వాటికి అయ్యే ఖర్చు,ఆదాయల గురించి తెలుసుకోవడం జరిగింది. ఇటువంటి ఇండస్ట్రియల్ టూర్స్ వాళ్ల విద్యార్థులు తరగతి గది లో చదువుకోవడం తో పాటు ప్రాక్టికల్ గా నేర్చుకోవడం జరుగుతుంది అని కళాశాల కరెస్పాండంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి తెలిపారు ఈ ప్రోగ్రామ్ లో విద్యార్థులతో పాటు అధ్యాపకులు కొలిపాక రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకుడు హరిప్రసాద్

### -బూజునూరుకి గర్వకారణంగా నిలుస్తున్న ఎన్ఆర్ఐ




**జమ్మికుంట జనవరి 8 (నినాదం) :** ఇల్లంతకుంట మండలం బూజునూరు గ్రామానికి చెందిన యువ నాయకుడు, ఎన్ఆర్ఐ సరిగోమ్ముల హరిప్రసాద్ సేవా భావంతో ముందుకు సాగుతూ గ్రామ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. విదేశాల్లో స్థిరపడినా, తన మట్టి మీద ప్రేమను మరచిపోకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో ముందుండి నడుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలు, నిరుద్యోగ యువతకు భరోసాగా నిలుస్తూ, పేద విద్యార్థులకు సైకిళ్లు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేసి వారి చదువుకు ప్రోత్సాహం అందిస్తున్నారు. అలాగే ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వానికి అర్థం చెబుతున్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న హరిప్రసాద్‌ను గ్రామ ప్రజలు ప్రశంసిస్తున్నారు. మాటలకే పరిమితం కాకుండా చేతలతో సేవ చేస్తున్న యువ నాయకుడిగా హరిప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు.

## చెలికాని రంగారావును పరామర్శించిన మాజీ జడ్పిటిసి పైడి



**దమ్మపేట, జనవరి 8(నినాదం):** మండలంలోని పట్వారిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు చెలికాని రంగారావు ను మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ క్రమంలో వారి ఆరోగ్య పరిస్థితి అడిగి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఎర్రగుంపు గ్రామంలో ఇటీవల మరణించిన తాటి సూర్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు దొడ్డాకుల రాజేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, తాటి చంద్రం, తాటి పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## విబీజి రామ్ జి అంశాలపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 08.(నినాదం):** వీబీ జి రామ్ జీ అంశాలపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు మానుకోవాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అన్నారు. ఇందులో భాగంగా 2004 నుండి చీ=జు+టా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది. గత 11 సంవత్సరాలలో బీజేపీ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది. ఇప్పటి వరకు చీ=జు+టా పథకం ద్వారా మొత్తం 11, 74,000/- కోట్ల ( పదకొండు లక్షల డెబ్బైనాలుగు వేల కోట్లు ఖర్చు చేస్తే, దాంట్లో 8,53,000/- కోట్ల రూపాయలు నరేంద్రమోదీ ప్రభుత్వమే అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో ఖర్చు చేసినదానికి మూడింతలు బీజేపీ ప్రభుత్వం ఈ పథకానికి నిధులు కేటాయించిందని అన్నారు. నరేంద్ర మోదీ ఏ ప్రభుత్వం పథకానికి స్వంత పేర్ల ను పెట్టుకోలేదు. ముఖ్యంగా ప్రధాన మంత్రి గ్రామీణ ఆవాస యోజన కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా ఆవాస్ యోజనగా మార్చుకుందన్నారు. అలాగే గ్రామీణ విద్యుదీకరణ యోజనను, రాజీవ్ గాంధీ గ్రామీణ విద్యుదీకరణ గా మార్చుకున్నారు. ఖేల్ రత్న అవార్డు ను సైతం రాజీవ్ గాంధీ ఖేల్ రత్న గా మార్చుకున్నారు. సుమారు 600 ప్రభుత్వ సంస్థలకు గాంధీ పేరును పెట్టుకున్న సంస్కారం కాంగ్రెస్ ప్రభుత్వానిది. రాజ్ భవన్ గా గతంలో పెట్టుకుంటే దాన్ని లోక్ భవన్ గా మార్చిన ఘనత భారతీయ జనతా పార్టీ ది అన్నారు. రాజ్ పత్ ను కర్తవ్యపత్ గా మార్చిన ఘనత బీజేపీ ది, రేస్ కోర్స్ రోడ్ గా ఉంటే లోక్ కల్యాణ్ మార్గ్ గా మార్చిన ఘనత భారతీయ జనతా పార్టీ ది. ప్రధాన మంత్రి కార్యాలయాన్ని పీఎంఓ పేరు సేవా తీర్థ గా నామకరణం చేసిన ఘనత భారతీయ జనతా పార్టీ ది అన్నారు. ఖూూ హయంలో చీణూ హయంలో చీ=జు+టా పథకానికి సంబంధించి తేడ గమనిస్తే, ఖూూ హయంలో 10 సం. రాల లో 1660 కోట్ల పనిదినాల కల్పన జరిగితే, చీణూ హయంలో 11 సం. రాల లో 3210 కోట్ల పనిదినాలు కల్పించిన ఘనత భారతీయ జనతా ది అని పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంది. ఖూూ హయంలో కేవలం 153 లక్షల పనులు పూర్తయితే, చీణూ హయంలో 862 లక్షల పనులు పూర్తయ్యాయి. ఖూూ హయంలో 2,13,220 కోట్ల కేంద్ర నిధులు విడుదలైతే, చీణూ హయంలో 8,53,810 కోట్ల నిధులు విడుదల చేసిన ఘనత భారతీ జనతా పార్టీ నరేంద్ర మోదీ గారిదని తెలిపారు. ఈ రోజు 100 రోజుల పనిదినాలు 125 రోజుల పని దినాలుగా పెంచుతూ రైతు కూలీల కోసం, ఉపాధి హామీ కార్మికుల కోసం, 25 పని దినాలు పెంచితే కాంగ్రెస్ ప్రభుత్వానికి కడుపు మంటగా ఉందా అని మండిపడ్డారు. నరేంద్ర మోదీ గారి ప్రభుత్వంలో ఉపాధి కూలీలకు తప్పని సరిగా 125 రోజుల పని దినాలు తప్పని సరి కల్పించాలని, లేని యెడల వారికి భృతి చెల్లించేలా చట్టం తీసుకొచ్చి దాని ద్వారా ఏ ఒక్కరికి నష్టం వాటిల్ల కుండా చేయాలనీ కేంద్రం చూస్తే కాంగ్రెస్ వాళ్ళకి ఎందుకు బాధగా ఉంది అని ప్రశ్నించారు. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీలో గ్రామ సభ ఏర్పాటు చేసి అక్కడ ఎటువంటి అభివృద్ధి పనులు కావాలో నిర్ణయించే చట్టాన్ని తీసుకొస్తే రేవంత్ రెడ్డికి భాదగా ఉన్నట్టుంది. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ లబ్ధి పొందడం కోసం బీజేపీ కి 400 పైగా స్థానాలు వస్తే రాజ్యాంగ మారుస్తారని తప్పుడు ప్రచారాలు చేసింది వాస్తవం కాదా అని అన్నారు. ూ×= తీసుకొచ్చి అన్ని ఓట్లు తీసేస్తున్నారని వీ×వీ వాళ్ళని సంతోష పెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ గగ్గోలు పెడుతుందిఅనేది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ముఖ్యంగా చనిపోయిన వారి పేర్లు, డూప్లికేట్ పేర్లు, అడ్రస్ మారిన వారి పేర్లు, ఎప్పటికప్పుడు సరిచేయడం. రాహుల్ గాంధీ ఓటు చోరీ పేరుతో బీహార్ ఎన్నికలకు పోతే ఏం జరిగిందో అందరికీ తెలుసు.

## వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి

**-రోడ్డు భద్రతపై అవగాహన ట్రస్మా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ**

**- హుజురాబాద్ ఎంవిఐ కంచె వేణు**



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం):** రోడ్లపై వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం తదితర భద్రతా నియమాలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవన్నారు. ప్రతి ఒక్క వాహనదా రునికి తాను, తన కుటుంబం ఎంత ముఖ్యమో మన ఎదురుగారోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగముగా బైక్ ర్యాలీ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 సందర్భంగా భారతదేశవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంచడానికి అనేక బైక్ ర్యాలీలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ రహదారి భద్రతపై కనీస అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ వాహనముల తనిఖీ అధికారి కంచి వేణు పేర్కొన్నారు. ముఖ్య ఉద్దేశ్యం రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం మరియు బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడం. హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని ర్యాలీల ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. నిబంధనల పాటింపు: అతివేగం నివారించడం, సీట్ బెల్ట్ ధరించడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకపోవడం వంటి నియమాలపై నినాదాలు విద్యార్థుల భాగస్వామ్యం యువతను విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ వారి ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తున్నారు. కార్యక్రమాల్లో భాగంగా అధికారులు రోడ్డు భద్రత ప్రతిజ్ఞలు చేయిస్తూ, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వస్తున్న వ్యక్తులు, వాహదారులు అంతే ముఖ్యమన్న విషయం పదే పదే గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా నాయకులు తిరుపతి రెడ్డి టిపిటిఎల్ఏ అధ్యక్షుడు రహమాన్ తో పాటు పలువురు ప్రైవేటు ఉపాధ్యాయులు రవాణా శాఖ సిబ్బంది ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రాంతాలలో పోలీసుల కార్డన్ సెర్చ్

**-అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**-హుజరాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి**

**-ఎనిమిది ట్రాక్టర్లు సీజ్ చేసిన పోలీసులు**



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం)** జమ్మికుంట మండలంలోని తనుగుల, విలాసాగర్, గంద్రపల్లి , వావిలాల గ్రామాలలో పోలీసులు గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. హుజురాబాద్ ఏసిపి మాధవి ఆధ్వర్యంలో విలాసాగర్ మానేరు వాగు నుండి అక్రమ ఇసుక రవాణా అధిక మొత్తంలో తరలిపోతున్న నేపథ్యంలో ప్రత్యేకమైన చెక్పోస్టులు ఏర్పాటు చేసినప్పటికీ గ్రామాలలో ఇసుక రవాణా జరుగుతుండడంతో ముందస్తు సమాచారం మేరకు వావిలాల గంద్రపల్లి, తనుగుల, విలాసాగర్ గ్రామాలలో కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 8 ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపి మాధవి మాట్లాడుతూ జమ్మికుంట మండలంలోని మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని మైనర్లకు వాహనాలు ఇస్తే కేసులు నమోదు చేస్తామని ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ రూరల్ సీఐ లక్ష్మీనారాయణ తోపాటు ఇల్లందకుంట వీణవంక సైదాపూర్ గ్రామాలకు సంబంధించిన ఎస్ఐలతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల కృషికి తోడ్పాటు హర్షణీయం

**-జిల్లా విద్యాధికారి కే.రాము**



**వెల్గటూర్,జనవరి08(నినాదం న్యూస్):** ఉపాధ్యాయులు తను పని చేసే పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు సీనియర్ ఉపాధ్యాయులు యాలం కొండాల్ రెడ్డి కృషి అభినందనీయమని జిల్లా విద్యాధికారి కే రాము అభిప్రాయపడ్డారు. వెలగటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితం స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కొండల్ రెడ్డి తన పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో రూ.3.65 లక్షల తో చేపట్టిన పలు కార్యక్రమాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులను నాలుగు బృందాలుగా విభజిస్తూ హౌసెస్ ఏర్పాటు తో ప్రత్యేక కార్యక్రమానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఒక్కో గ్రూపు విద్యార్థికి ఒక్కో రకమైన క్రీడా దుస్తులు కొండాల్ రెడ్డి పూర్వ విద్యార్థుల దాతృత్వంతో సమకూరాయి. దీంతో పాటు విద్యార్థులకు ప్యూరిఫైడ్ వాటర్ అందించేందుకు గత ఎనిమిది ఏళ్ల క్రితం ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ ఓ ప్లాంట్ పునరుద్ధరించి విద్యార్థులకు తాగునీటి వసతికి చర్యలు చేపట్టారు. నాలుగు మరుగుదొడ్లు నిర్వహణ లేకపోవడంతో వీటిని మరమ్మత్తు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. ప్రధాన ద్వారం గేటు, పాఠశాల బోర్డు,నూతన భవనం రక్షణ కోసం ప్రత్యేక గేటు,తదితర కార్యక్రమాలను చేపట్టారు. వీటిని స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి,ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కే రాము మాట్లాడుతూ.. పనిచేసే పాఠశాలలో విద్యార్థుల శ్రేయస్సుకోసం ఉపాధ్యాయులు పాటుపడడం అభినందనీయమన్నారు. జిల్లా విద్యాశాఖ ద్వారా పాఠశాలలో అవసరమైన సౌకర్యాలు కల్పనకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. కొండల్ రెడ్డి సేవా తత్పరత ఉపాధ్యాయులందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ గంద్ర ప్రతాప్ రావులను అధికారులు శాలువా తో సత్కరించారు. ఏ ఎం ఓ చంద్ర శేఖర్, మండల విద్యాధికారి ప్రభాకర్, ఆర్ ఐ రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు నందయ్య, మాజీ సర్పంచులు మెరుగు మురళీ గౌడ్,బండమీది ముత్తయ్య,మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్,వార్డు సభ్యులు ఎర్రోళ్ల దీపక్, ఎనగనందుల నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

## సర్పంచ్ బండమీది కవిత గోపిలకు ఘన సన్మానం




**వెల్గటూర్, జనవరి 08(నినాదం న్యూస్):** గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న గ్రామ నూతన సర్పంచ్ బండమీది కవిత గోపి దంపతులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్గటూర్ ప్రధానోద్యాయులు నందయ్య,ఉపాధ్యాయుల బృందం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందయ్య పాఠశాల అభివృద్ధికి సహకరించాలని నూతన సర్పంచ్ బండమీది కవిత గోపి లను కోరగా.. తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి రాము మరియు మండల విద్యాధికారి ప్రభాకర్,సిబ్బంది పాల్గొన్నారు.

## పటేల్ క్రికెట్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల




**కరీంనగర్, జనవరి 8(నినాదం) :** తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ సీజన్3 పోస్టర్‌ను మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్లహరి శంకర్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాట పటిమను పెంపొందిస్తాయని అన్నారు. సామాజిక ఐక్యతకు క్రీడలు వేదికలుగా మారుతున్నాయని, మున్నూరు కాపు పటేల్ యువతను ఒకతాటిపైకి తీసుకువచ్చేలా పటేల్ క్రికెట్ లీగ్ వంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి పోటీలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. టీఎంకేజేఎఫ్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ కార్యదర్శి సుదల వెంకటరమణ పటేల్ మాట్లాడుతూ పటేల్ క్రికెట్ లీగ్ సీజన్3మ్యాచ్‌లు జనవరి 9 నుంచి 11 2026 వరకు వేములవాడలో నిర్వహించనున్నారు. జనవరి 11న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. గతంలో నిర్వహించిన సీజన్లకు విశేష స్పందన లభించిందన్నారు. సీజన్1 (2024)లో జగిత్యాల జట్టు విజేతగా నిలవగా, సీజన్2 (2025)లో కర్ణాటక రాయచూర్ జట్టు టైటిల్ కైవసం చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం సహాయ కార్యదర్శి రాచమల్ల సుగుణాకర్ పటేల్, రవి పటేల్, గాండ్ల శేఖర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 6302970621, 94915 55446 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ న్యాయవాది అజారుద్దీన్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 08.(నినాదం):** మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది మహమ్మద్ అజరుద్దీన్ గురువారం హస్తం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది,నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమా భీమ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిన్ను,ఖాదర్ పాషా, సయ్యద్ బదర్, మహమ్మద్ ఖుద్దుస్,నుస్రత్, షాహీద్, సయ్యద్ జహీర్, ఖైసర్, రియాజ్, మజారుద్దీన్, రహీమ్ ఉద్దీన్, యూనస్, అర్షద్, జహీద్, ముజాహిద్, అహ్మద్, జహీర్, అహ్మద్, ఇసాక్, నజాం, వాజీద్, ఇసాక్, ఇల్యాస్, అఫ్రోజ్, ఫెరోజ్, అయాన్ ఖాన్, యూసుఫ్, రయిస్, అన్వర్, కలీమ్, మోయిన్, పాషా, అక్తర్, అలీమ్, సల్మాన్, అద్నాన్, సలీమ్, అహ్మద్, సోహెల్, జాకీర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మాజీ కౌన్సిలర్ ఆత్మహత్య



**జమ్మికుంట, జనవరి 8 (నినాదం)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ పొనగంటి సారంగం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో గడ్డి మందు తాగి తన వ్యవసాయ భూమి వద్ద ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సారంగం. ఇది గమనించిన స్థానికులు హుటాహుటిన బుధవారం హనుమకొండ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా గురువారం సాయంత్రం మృతి చెందాడు. మృతుడు సారంగం కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్థికపరమైన ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ నోట్ రాసినట్లు సమాచారం. సారంగం మృతి బాధాకరం.. ప్రణవ్ మాజీ కౌన్సిలర్ సారంగపాణి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం వారి కుటుంబానికి పార్టీకి తీరని లోటు అని ఆ కుటుంబానికి ఆ భగవంతుడు అండగా నిలవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

శుక్రవారం, తెలంగాణ
09 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# మొక్కల పెంపకం యజ్ఞంలా చేపట్టాలి

**ప్రతి ఒక్క పెరిగేలా చర్య తీసుకోవాలి**

**మొక్కల ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన ఉండాలి**

**భవిష్యత్ తరాలకు ఫలాలు అందేలా మొక్కలు పెరగాలి**

**మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు వెల్లడి**





**పాలేరు జనవరి 08(నినాదం):** నేలకొండపల్లి మొక్కల పెంపకం ఒక యజ్ఞంలో చేపట్టాలని మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గురువారం స్థానిక పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఎనిమిదో వార్డులోని ప్రాథమికొన్నత పాఠశాలలో గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఆధ్వర్యములో మరియు ఎనిమిదవ వార్డ్ సభ్యుడు వంగవేటి పవన్ కుమార్ సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు ఎనిమిదవ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులు మొక్కల నాటడంతో కాకుండా వాటిని పెరిగేలా చర్య తీసుకోవాలి ఆయన అన్నారు. ప్రతి మొక్క యొక్క ప్రయోజనాల పై అవగాహన విద్యార్థులకు ఉండాలన్నారు. మీరు నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు ఫలాలు అందేలా చూడాలని ఆయన కోరారు. వచ్చే రెండు నెలల్లో జరగనున్న పరీక్షల్లో అధిక శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అనుకోరారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని ఆయన అన్నారు. ఈ పరీక్షలు అత్యధిక మార్కులు సాధించి మంచి గుర్తింపు పొందాలని ఆయన కోరారు.

**వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకోవాలి - ఎంఈఓ చలపతిరావు**

వనజీవి రామయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అబశ్రీశ్రీ ఎంఈఓ చలపతిరావు అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ఉద్దేశించి విద్యార్థితో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒకొక్కరు ఒక్కొక్క ఒక్కరు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని ఆయన కోరారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మొక్క చెట్టు అవుతుందని విద్యార్థుల భవిష్యత్తు కూడా అలానే ఉంటుందని ఆయన అన్నారు. నాటే ప్రతి మొక్క పెరుగుదలకు విద్యార్థులకు కృషి చేయాలని ఆయన కోరారు. వచ్చే పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను హై స్కూల్ కు తీసుకురావాలని అనుకోరాదు.

**మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత - ఏపీఎం సురేందర్.**

మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యత అని ఏపీఎం సురేందర్ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నాటిన మొక్కలను సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నాటిన ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆటపాట మొక్కల పెరుగుదల వంటి అంశాలు తెలిసి ఉండాలని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థులు చాలెంజిగా తీసుకొని విద్యతోపాటు మొక్క పెరుగుదలకు కృషి చేయాలని కోరారు.

**మొక్కలు నాటుదాం పర్యావరణ కాపాడుదాం**
**- సర్పంచ్ వెంకటలక్ష్మ**

మొక్కలు నాటుదాం పర్యావరణ కాపాడుదాం అని స్థానిక సర్పంచ్ శీలం వెంకటలక్ష్మ అన్నారు. ఒకలాట కార్యక్రమం భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకునే బాధ్యత మనపై ఉంటుందని అన్నారు. విద్యార్థులు తమ చదువుతోపాటు నాటిన మొక్కలను సంరక్షంచుకోవాలనే బాధ్యత మనందరిపై ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువులో భాగంగానే మొక్కల పెరుగుదలకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, వార్డు సభ్యులు సింధు, ప్రమీల, భాను, ఈశ్వరి, అన్నపూర్ణ, రాంబాయి, ఎలమంద, కోటేశ్వరరావు, వెంకటమ్మ , రోహిత్, వినోద్సు,ప్రజ, హైస్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు గణేష్,,గోవిందరెడ్డి, ఆదిశేషు, రవి, గ్రీన్వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ప్రతినిధి రవి, సంజయ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి

**సర్పంచ్ నల్ల సుమిత**



**చింతపల్లి ,జనవరి 8 (నినాదం):** గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే లక్ష్యంగా సభ్యులంతా సహకరించాలని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి అన్నారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం వార్డు సభ్యులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సభ్యులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని అన్ని వీధుల్లో పారిశుద్ధ్యం పనులను పర్యవేక్షంచడానికి కార్యదర్శి తో పాటు ఆయా వార్డుల సభ్యులు కృషి చేసినప్పుడే గ్రామ ప్రజలు పాలకుల పట్ల నమ్మకం కలిగి ఉంటారన్న విషయాన్ని గుర్తించాలని ఆమె అన్నారు. గ్రామంలో ప్రధానంగా నీటి సమస్య, వీధిలైట్ల సమస్య తలెత్తకుండా చూడాలని కార్యదర్శికి ఆమె సూచించారు. అదేవిధంగా నర్సరీ పెంపకం పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి సభ్యులంతా కలిసి కృషి చేయాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు కాటపాక శ్రీను, కాటపాక సుష్మ , ఉల్వాల లక్ష్మమ్మ , వసుకుల లక్ష్మయ్య, కనకటి ధనలక్ష్మ, ఎరుకల కృష్ణయ్య ,గడ్డంపల్లి వెంకట్ రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమస్యలపై అవగాహన




**చింతపల్లి ,జనవరి 8 (నినాదం) :** మండల కేంద్రంలోని డాక్టర్ అలుకా జైహింద్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలోని ధైర్యపురి తండా వాసులకు సామాజిక సమస్యలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ధన్ రాజు , ప్రోగ్రాం ఆఫీసర్ వాసురామ్ ల ఆధ్వర్యంలో పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం తగ్గించడం, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు వంటి సామాజిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు బ్యానర్లు, నినాదాలతో ధైర్యపురి తండాలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కేఎల్ కిరణ్ కుమార్, వీ. లింగస్వామి, జే. ప్రభాకరరెడ్డి, డి. అంజయ్య, ఆర్. ఉమశేఖర్రెడ్డి, బీ. శివకుమార్, పీ. రాములు, డి. శ్వేత, బాబు, గిరి, శివ, చారి , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రెండు మండలాల్లో మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె పర్యటన

**పాల్గొననున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**దమ్మపేట, జనవరి 8(నినాదం):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మరియు తెలంగాణ భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం అశ్వారావుపేట, దమ్మపేట మండలాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ముందుగా అశ్వరావుపేట అగ్రికల్చర్ వ్యవసాయ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అనంతరం రైతు సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మరియు వ్యవసాయ సామాగ్రి ఫోటో ఎగ్జిబిషన్లో ఇరువురు మంత్రులు పాల్గొననున్నారు. అనంతరం దమ్మపేట మండల పరిధిలోని సీతారామ ప్రాజెక్టు పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

## రెండో విడత ఇందిరమ్మ చీరలు పంపిణీ

**మల్హర్, జనవరి 08 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచెర్ల భారతమాత ఐకెపి విఓఏ బొంతల సరిత, ఆద్వర్యంలో గురువారం రెండో విడత ఇందిరమ్మ చీరలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాడిచెర్ల ఐదవ వార్డు సభ్యుడు తిర్రి అశోక్ గౌడ్ హజరై



లబ్ధిదారులకు చీరలు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ మహిళా గ్రూప్ సభ్యులతో పాటు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ చీరలు అందించాలనే లక్ష్యం తో రెండో విడత పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పి.డి.ఎస్.యూ నూతన సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవ ఎన్నిక



**ఖమ్మం, జనవరి 08(నినాదం):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలను జనవరి 5,6,7 తేదీల్లో వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని లిపి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పిమహేష్ పోడపంగి నాగరాజ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని వారు తెలిపారు లినూతన రాష్ట్ర సహాయ కార్యదర్శి గోకినపల్లి మస్తాన్:.ఈ మహాసభ విద్యారంగ సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన,ూణూఖ రాష్ట్ర గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూలి .విద్యారంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా బలమైన విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తామని ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడతామని, నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని. ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు. ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి కేయుకు అనుబంధమైన బిపిడి కళాశాలకు హాస్టల్ సౌకర్యం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు అధిక ఫీజులు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య నారాయణ కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి విద్యార్థులకు ప్రాణాలు తీస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేసే యజమాన్యం కేసులు నమోదు చేయాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పోరాటాలు నిర్మిస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ ఇచ్చిన దాని ప్రకారం ఉద్యోగాల నోటిఫికేషన్స్ ఇవ్వాలన్నారు. విద్యా ప్రైవేటీకరణ రోజురోజుకు పెరిగిపోతుందని పేదవాళ్లకు విద్యా, ఉపాధి, వైద్య అవకాశాలు మరింత దూరం అవుతున్నాయి అన్నారు. దీంతో సమాజంలో సామాజిక, సంస్కృతిక,ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయి అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అదేవిధంగా విద్యా ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణ వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. శ్రీ చైతన్య నారాయణకార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేసేంతవరకు పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## వరద కాలువలో రైతుల కట్ట నిర్మాణం పనులు

- **సాగునీటి కోసం ముందుకు కదిలిన రైతులు**
- **కొనసాగుతున్న కట్ట పనులు**



**ఆర్మూర్, జనవరి 8 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ - గాండ్లపేట్ గ్రామాల మధ్యగల పెద్దవాగుపై అన్ని గ్రామాల ప్రజలకు, రైతులకు సాగునీరు అందించేందుకు పెద్దవాగు పై అక్విడెక్ట్ వంతెన నిర్మించడం జరిగింది. గత వర్షాకాలం లో భారీ వర్షాలు కురిసి వరద వృద్ధికి పెద్దవాగు పై నిర్మించిన వరద కాలువ అక్వి డెక్టుకు గండి పడింది. దీంతో వరద కాలువ కు నీటిని అధికారులు నిలిపివేశారు. గండిపడ్డ ప్రాంతాల్ని గత ఆరు నెలల క్రితం ఎస్సారెస్పీ సి.ఇ. సుధాకర్ రెడ్డి, ఎస్సారెస్పీ అధికారులు సందర్శించి గండిని పరిశీలించి, డిసెంబర్లో గండి మరమ్మత్తు పనులు చేపట్టి రవి సీజన్లో రైతులకు సాగునీరు అందిస్తామని ఎస్ఆర్ఎస్పి అధికారులు తెలియజేశారు. డిసెంబర్ గడిచిపోయినప్పటికీ, ఎలాంటి మరమ్మత్తులు చేపట్టకపోవడం, అధికారులు మాట మేరకు రైతులు డిసెంబర్ లో సాగునీరు అందిస్తారని ఎస్సారెస్పీ అధికారులు తెలియజేయడంతో, వరద కాలువపై ఆధారపడ్డ ఆయా గ్రామాల రైతులు పంటలు సాగు చేశారు. మరమ్మత్తులు చేపట్టకపోవడంతో, సాగునీరు అందకపోతే మోర్తాడ్ మండలంలోని పలు గ్రామాలలో రైతుల 1500 ఎకరాల పంట, కమ్మర్పల్లి మండలంలోని పలు గ్రామాలలో 1100 ఎకరాల పంట నష్టపోతామని తెలుసుకొని గత ఆరు రోజుల క్రితం భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో రైతులు సమావేశం నిర్వహించుకుని, అధికారులకు, నాయకులకు వినతి పత్రాలు అందజేసి, కాళేశ్వరం నుండి ఎల్లంపల్లి, ఎల్లంపల్లి నుండి మెట్పల్లి మండలంలోని సత్యక పేట నుండి తమ మోర్తాడ్ వరద కాలువలోకి నీటిని పంపిణీ చేయాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో అధికారులు స్పందించి వరద కాలువకు పడ్డ గండి మరమ్మత్తులకై టెండర్లు ఖరారు చేశారు. తమ పంటలకు సాగునీరు ఆలస్యం అవుతుందని తెలుసుకొని మోర్తాడ్ - గాండ్ల పేట్ మధ్యగల వరద కాలువలో రైతులు స్వచ్ఛందంగా తమ సొంత డబ్బులతో ఎత్తిపోతల సాగునీరు వచ్చే విధంగా వరద కాలువలో మట్టితో కట్ట నిర్మాణం పనులను గత మూడు నాలుగు రోజులుగా చురుకుగా కొనసాగిస్తున్నారు. ఈ కట్ట నిర్మాణం పనులను నాణ్యతతో ఉండేలా భీంగల్ తాలూకా వ్యవసాయ దారుల సంఘం రైతులు, ఎస్సారెస్పీ అధికారులు దగ్గరుండి వార్త కాలువలో కట్ట పనులను చురుకుగా కొన సాగిస్తూ పూర్తి చేయించేందుకు కృషి చేస్తున్నారు. ఈ కట్ట పనులు రేపటిలోగా పూర్తి అయితే వరద కాలువ కు కాళేశ్వరం నీరు లిఫ్టింగ్ ద్వారా రెండు రోజుల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయని రైతులు, ఎస్సారెస్పీ అధికారులు తెలియజేశారు. ఎస్సారెస్పీ అధికారులు వరద కాలువ కు మోర్తాడ్,కమ్మర్పల్లి మండలాల రైతులకు సాగునీరు లిఫ్ట్ ద్వారా అందించేందుకు దొనకల్ గ్రామాల ప్రాంత సమీపంలో రెండు ప్రాంతాలలో, మోర్తాడ్ గాండ్ల పేట్ గ్రామాల మధ్య రైతులకు కాళేశ్వరం తాగునీరు లిఫ్టింగ్ ద్వారా అందించేందుకు వరద కాలువలో మట్టితో ఆనకట్టలు నిర్మించినప్పటికీ, అవి తక్కువ ఎత్తులో ఉండడం వల్ల నీరు నిల్వ ఉండదనో, రైతులకు సరిపడా నీరు నిల్వక పోవచ్చని రైతులు ఆలోచించి స్వచ్ఛందంగా మోర్తాడ్ భీంగల్ తాలూకా వ్యవసాయదారుల సంఘం రైతులు సొంత ఖర్చులతో ఆన కట్ట ఎత్తు పెంచుకుంటూ తమ పంట పొలాల్లోకి తాగునీరు వచ్చే విధంగా దగ్గరుండి పనులను పర్యవేక్షస్తూ కృషి చేస్తున్నారు.

## కులాలు, వర్గాల కతీతంగా మత్స్యశాఖ సహకార సంఘం అభివృద్ధి చెందాలి

- **మేకల మల్లి బాబు యాదవ్, దనియాకుల హనుమంతరావు**



**ఖమ్మం, జనవరి 08(నినాదం):** రాజకీయాలు కులాలు వర్గాలకతీతంగా గిరిజనులు గిరిజనేతరులు ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఆర్థికంగా బలోపేతం కావాలని మాజీ జెడ్పిటిసి, మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని కొండాయిగూడెం మత్స్య శాఖ సహకార సంఘంలో నూతనంగా గిరిజనులు సభ్యత్వం తీసుకున్నారు. ప్రభుత్వం వారిచే జారీ చేయబడిన సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. తదనంతరం మత్స్యశాఖ సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన పంపిణీ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియా కుల హనుమంతరావు తో పాటు పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏజెన్సీ ఏరియా ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం మత్స్యశాఖ సంఘంలో 207మంది గిరిజనులను సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని, వారంతా ఐటిడిఏ, మత్స్య శాఖ ద్వారా చేపలు పట్టడం వల విసరడం మార్కెటింగ్ చేయడం లాంటి వాటిని నేర్చుకోవడం జరిగిందని, అదేవిధంగా ప్రతి సంవత్సరం చెరువులలో చేప పిల్లల పోసి పెంచుకోవాలని, దీనికోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అనేక రాయితీలు, భీమా సౌకర్యం, కల్పించిందని, కులాలు తెగలు, బేధాభిప్రాయాలు లేకుండా సంఘం సభ్యులంతా ఒక కుటుంబం లాగా ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని శ్రీను, సంఘం ప్రధాన కార్యదర్శి బండి నాగేశ్వరరావు, డైరెక్టర్లు అయితనబోయిన వీరభద్రం, తురక బిక్షం, చల్ల పెద్ద నాగయ్య, చల్ల నరసింహారావు బండి బేగయ్య, చల్ల మల్లయ్య బానోతు లక్ష్మ, ధరావత్ లాలు అయితనబోయిన విటల్ రావు, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు అయితనబోయిన నాగేశ్వరరావు ధర్మ సోత్ కిషన్, ధర్మ సోత్ నాగేశ్వరరావు, భానోత్ వీరన్న బానోతు కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబాల నేటి యువతకు ఆదర్శం

**నివాళులర్పించిన పలువురు నేతలు**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 8:(నినాదం):** దివంగత హేతువాద సంఘం నేత, కాంగ్రెస్ వాది, గ్రామ అభివృద్ధి ప్రదా త అంబాల నరసయ్య జీవితం నే టి యువతకు ఆదర్శమని హేతు వాద సంఘం, సిపిఎం, కాంగ్రెస్, గోపా, గౌడ సంఘం నేతలు అన్నా రు. గురువారం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో అంబాల నరసయ్య సంస్మరణ సభను హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు కన్నెబోయిన అంజ య్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో హేతువాద సంఘం నా యకులు బివి రాఘవులు, కట్టెకోల చిన నరసయ్య, బోగా గిరి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెంకటర త్నం కొరివి, సిపిఎం మండల కార్య దర్శి తాళ్లూరి వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు బిక్కసాని గంగాధరరావు, బి ఆర్ ఎస్ కార్మిక సంఘం నాయకులు కాసాని నాగే శ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు టి శ్రీని వాసరావు జి మల్లయ్య, బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి రమణారావులు అంబాల చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నమ్మి న సిద్ధాంతానికి కట్టుబడి హేతు వాద ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయడంలో అహర్నిశలు పాటు పడ్డారన్నారు. గ్రామ అభివృద్ధిలో తన వంతుగా కృషి చేస్తూ ఉన్నత పాఠశాలను తీసుకురావడంతో పాటు గ్రామానికి త్రాగునీరుతో పా టు పలు అభివృద్ధి కార్యక్రమాలలో తానుభాగస్వామ్యమయ్యాడన్నారు. మూఢనమ్మకాల విషయంలో ప్రజలను మరింత చైతన్యవంతం చేశాడని వారు పేర్కొన్నారు.గ్రామం లోని యువత చెడు మార్గాన పట్ట కుండా వారికి వెన్నంటే ఉన్నార న్నారు. మొదట ఆస్తికవాదిగాఅడు గులు వేసిన అంబాల ఆ తర్వాత కాలంలో హేతువాద ఉద్యమం పట్ల ఆకర్షితుడై చివరి శ్వాస వరకు హేతువాదిగానే తన జీవిత జీవి తాన్ని కొనసాగించాడన్నారు.

**గోపా, గౌడ సంఘం నేతల నివాళులు..**

అంబాల నరసయ్యకు పలు సం ఘాల నేతలు నివాళులు అర్పిం చారు. ఐఎంఏ రాష్ట్ర నాయకులు, గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొ ల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నా యకులు పొట్లపల్లి శేషగిరిరావు, కూసుమంచి మాజీ ఎంపీపీ బొల్లి కొండ శ్రీనివాసరావు, ప్రముఖ న్యా యవాదులు ఐతగాని జనార్ధన్, విప్లవ కుమార్ తదితరులు అం బాల సేవలను కొనియాడారు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

## సైనసైటిస్ లక్షణాలుంటే నిర్లక్ష్యం చేయొద్దు

**మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్‌టీ సర్జన్ డా. అలోక్**



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం) :** ప్రస్తుత కాలంలో వాతావరణ మార్పులు, కాలుష్యం, దుమ్ము, అలర్జీలు పెరగడం వల్ల సైనసైటిస్ సమస్య అనేక మందిని వేధిస్తున్నట్లు నిజామాబాద్ మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్టీ సర్జన్ డా. అలోక్ తెలిపారు. సైనసైటిస్ అనేది ముక్కులో ఉన్న సైనస్ గుహల్లో ఇన్ఫెక్షన్ లేదా వాపు ఏర్పడడం వల్ల వచ్చే వ్యాధి అన్నారు. దీని కారణంగా ముక్కు బ్లాక్ అవడం, ముక్కులో నుండి నీరు కారడం, తలనొప్పి, ముఖ భాగంలో నొప్పి, కళ్ల చుట్టూ వాపు, గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. కొంతమందిలో దీర్ఘకాలంగా కొనసాగితే నిద్రలేమి, అలసట కూడా ఏర్పడుతుందన్నారు. సైనసైటిస్‌కు ప్రధాన కారణాలుగా జలుబు పూర్తిగా నయంకాకపోవడం, అలర్జీలు, పొగతాగడం, ధూళిఉకాలుష్యానికి ఎక్కువగా గురికావడం, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి అంశాలు ఉన్నాయని వివరించారు. ప్రారంభ దశలో సరైన వైద్య చికిత్స తీసుకుంటే సైనసైటిస్‌ను పూర్తిగా నియంత్రించవచ్చని చెప్పారు. సైనసైటిస్ చికిత్సలో మందులతో పాటు అవసరమైతే ఆధునిక ఎండోస్కోపిక్ శస్త్రచికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. స్వయంగా మందులు వాడటం లేదా నిర్లక్ష్యం చేయడం వల్ల సమస్య తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సైనసైటిస్ నివారణకు పరిశుభ్రత పాటించడం, ధూళి ఉన్న ప్రాంతాల్లో మాస్క్ ధరించడం, చల్లని పానీయాలను తగ్గించడం, అలర్జీ కారకాలను దూరంగా ఉంచడం, జలుబు వచ్చిన వెంటనే వైద్యులను సంప్రదించడం ఎంతో అవసరమని డా. అలోక్ సూచించారు. సైనసైటిస్ సంబంధిత లక్షణాలు కనిపించిన వెంటనే అర్హత కలిగిన ఈఎన్‌టీ వైద్యులను సంప్రదించాలని ఆయన ప్రజలకు సూచించారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 9 జనవరి 2026


## ఎస్వి డిగ్రీ కళాశాల విద్యార్థుల అవగాహన ర్యాలీ



**సూర్యాపేట ప్రజలు జనవరి 8 (నినాదం):** ఎస్ వి డిగ్రీ కళాశాల ఎన్ సి సి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం డ్రగ్స్ నిర్మూలన అవగాహన ర్యాలిని జిల్లా కోర్టు నుండి ప్రారంభించి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డా. వి . వెంకటేషులు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోకూడదని సూచించారు. పిల్లల ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు దృష్టి సారించాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ,ఎన్ సి సి ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాలి

**- తొర్రూరు డిఎస్పి కృష్ణ కుమార్**

**నెంబర్ ప్లేట్ లేని వాహనాలను నడపరాదు..**

**సీఐ రాజ్ కుమార్ గౌడ్**

**వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి..**

**- ఎస్సై వీరభద్రరావు- రెండవ ఎస్సై కోటేశ్వరరావు**



**డోర్నకల్/మరిపెడ జనవరి 8(నినాదం):** రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని తొర్రూర్ డి.ఎస్.పి కృష్ణ కుమార్ రోడ్డు భద్రతావారోత్సవాల్లో భాగంగా మరిపెడ మండల కేంద్రంలోని వాహనదారులు రోడ్డు భద్రతనియమాలు పాటించి,వారితో రోడ్డు భద్రత ప్రమాదాలను తగ్గించాలని ప్రమాణంచేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రోడ్డు భద్రతా మహోత్సవాలు ఏటానిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను వెంటతీసుకెళ్లాలన్నారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవ్ చేయాలన్నారు.మద్యంసేవించడం,సెల్‌ఫోన్ చూడడం,నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడంవల్ల ప్రమాదాలకు గురవుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐరాజకుమార్ గౌడ్,ఎస్సై వీరభద్రరావు,సెకండ్ ఎస్ఐ కోటేశ్వరరావు మరియు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.


## వినతిపత్రం అందజేత



**సిద్దిపేట దుబ్బాక ( నినాదం):** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందే గ్రామానికి సంబంధించిన అందె మిరుదొడ్డి ప్రధాన రహదారి దుస్థితిపై తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసి,అందే గ్రామ సర్పంచ్ కదారి యాదగిరి అందే గ్రామ అభివృద్ధి ట్రస్ట్ ఆధ్వర్యంలో తరఫున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా అందే గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బందులు,వర్షాకాలంలో ఏర్పడుతున్న తీవ్ర సమస్యలు,రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో ఎదుర్కొంటున్న కష్టాలను మంత్రి మేడం దృష్టికి తీసుకెళ్లారు.ప్రస్తుతం ఈ రోడ్ పూర్తిగా దెబ్బతిని, విద్యార్థులకు , ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా మారిందని వివరించారు.ఈ విషయంపై మంత్రి శ్రీమతి సీతక్క సానుకూలంగా స్పందిస్తూ,గ్రామ ప్రజల సమస్యలను అర్థం చేసుకుని,స్పెషల్ గ్రాంట్ కింద త్వరితగతిన అందె,మిరుదొడ్డి రోడ్ పనులు చేపట్టాలని సంబంధిత ఇంజినీర్-ఇన్-చీఫ్ కి ఎండార్స్ చేయడం జరిగింది. అదేవిధంగా మంత్రి మేడం సూచనల మేరకు ఆ వినతిపత్రాన్నిఇంజినీర్-ఇన్-చీఫ్ కి కూడా ప్రత్యక్షంగా సమర్పించడం జరిగింది.ఈ రోడ్ పనులు త్వరలోనే ప్రారంభమై పూర్తవుతాయని,దీంతో అందే గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు కూడా రాకపోకల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయనిగ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అందె మిరుదొడ్డి రోడ్ అభివృద్ధి జరిగితే గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడటంతో పాటు రైతులకు, విద్యార్థులకు, ఉద్యోగులకు మరింత సౌకర్యం కలగనుందని గ్రామ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో అందె డెవలప్ మెంట్ ట్రస్ట్ చైర్మన్ బుర్ర సతీష్, ప్రవీణ్, వరాల రాజు కుమార్, జక్కుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు

**కల్వకుర్తి, జనవరి 8 (నినాదం) :** ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రవాణా శాఖ అధికారి అశోక్ సూచించారు. గురువారం పట్టణ సమీపంలోని సిబిఎం కళాశాలలోని రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు 2026



లో భాగంగా విద్యార్థులందరికీ కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన రవాణా శాఖ అధికారి అశోక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స లేకుండా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ఈ విషయాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని సూచించారు. అనంతరం దాదాపు 900మంది విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ట్రాపిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెకు రక్తప్రసరణ ఆగిపోతే అత్యంత ప్రమాదకరం

**-సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పవన్ పోద్దార్**




**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం)** గుండెకు రక్త ప్రసరణ ఆగిపోవడం వల్లఅత్యంత ప్రమాదకరమని, వెంటనే చికిత్స అందించకపోతే గుండె పనితీరుదెబ్బతింటుందని సీనియర్ కన్సల్టెంట్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్‌డాక్టర్ పవన్ పోద్దార్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారంప్రత్యేక గుండె చికిత్సపై హైదరాబాద్ యశోదా ఆసుపత్రి వైద్యులు విలేకరులసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హార్ట్ అటాక్(ఆక్యూట్ కోరొనరీ సిండ్రోమ్) అనేది గుండెకు రక్తప్రసరణ అకస్మాత్తుగాఆగిపోవడం వల్ల ఏర్పడే అత్యంత ప్రమాదకర పరిస్థితి అని, వెంటనే చికిత్సఅందించకపోతే గుండె పనితీరు దెబ్బతినడం, గుండె వైఫల్యం లేదా ప్రాణాపాయంసంభవించే అవకాశం ఉంటుందని సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ పవన్ పోద్దార్,అసోసియేట్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎ.రాఘువేందర్ గౌడ్‌అన్నారు. ముఖ్యంగా వృద్ధులలో గుండె రక్తనాళాల్లో అనేక బ్లాకేజీలుఉన్నప్పుడు ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుందని, ఈ కేసులో సకాలంలో చేసినథ్రాంబోలిసిస్, అనంతరం ఆధునిక కార్డియాక్ పరీక్షలు, సరైన వైద్య నిర్వహణవల్ల తీవ్రమైన హార్ట్ అటాక్‌కు గురైన వృద్ధ రోగి ప్రాణాలను యశోదాఆసుపత్రి వైద్యులు కాపాడారని చెప్పారు. బైపాస్ శస్త్ర చికిత్సకు సమానంగాకట్టింగ్ బెలూన్ (యాంజియోప్లాస్టి) ప్రత్యేక చికిత్స ద్వారా హార్ట్ ఎటాక్‌గురయ్యే వారి ప్రాణాలు కాపాడవచ్చని వారన్నారు. అత్యాధునిక వైద్యసదుపాయలతో బైపాస్ శస్త్ర చికిత్స లేకుండా యశోద హాస్పిటల్ వైద్యులు 76ఏళ్ల వృద్ధునికి కట్టింగ్ బెలూన్ ప్రత్యేక వైద్య పద్ధతుల ద్వారా చికిత్సచేసి ప్రాణాలు కాపాడమని అన్నారు. వనపర్తి పట్టణానికి చెందిన ఎం.కృష్ణగోకుల్ దాస్ కు నవంబర్ లో ఛాతిలో నొప్పి రావడంతో చికిత్సకు స్థానికవైద్యుని కలవడంతో వైద్యుడు ఈసీజీ పరీక్ష నిర్వహించి హార్ట్ ఎటాక్ గానిర్ధారించారని అన్నారు. గుండెకు రక్తప్రసరణ జరిగే ప్రధాన 3 రక్త నాళాలుమూసుకోవడంతో రేటే ప్లేస్ ఇంజక్షన్ తో తాంబ్రెలిసిస్ చేసి మెరుగైన అధునాతనవైద్య చికిత్స కోసం మలక్ పేట యశోద హాస్పిటల్ కు రెఫర్ చేశారన్నారు. యశోదహాస్పిటల్ వైద్యులు కృష్ణ గోకుల్ దాస్ కు వైద్య పరీక్షలు నిర్వహించి మూడురక్త నాళాలు మూసుకున్నాయని, బైపాస్ శాస్త్ర చికిత్స చేయించుకోవాలనినసూచించామని తెలిపారు. కానీ వారి కుటుంబ సభ్యులు బైపాస్ సర్జరీ వద్దనడంతోయశోద హాస్పిటల్ వైద్యులు అధునాతన ప్రత్యేక వైద్య పద్ధతుల ద్వారా బహుళరక్తనాళాల లోపల పరిస్థితిని స్పష్టంగా చూపించే ఇన్ ట్రా వాస్క్యులర్ఇమేజింగ్ అల్ట్రా సౌండ్( ఐ ఈ యు ఎస్ ) తో స్క్రీన్ పై రక్తనాళాల్లోనిలోపలి స్థితినీ గమనిస్తూ "కట్టింగ్ బెలూన్"(యాంజియోప్లాస్టి) వంటిప్రత్యేక వైద్య పద్ధతితో సమస్యత్మకంగ ఉన్న రక్తనాళాలను వెడల్పు చేస్తూరక్తప్రసరణ పెరిగే విధంగా చికిత్స చేసి లెఫ్ట్ సర్కం ఫ్లెక్స్ ఆర్టరీ లో2.25, 20 మిల్లీమీటర్ల స్టంట్ వేశామన్నారు. గుండెకు ముఖ్యమైన ఎల్ ఏ డి,పక్క నున్న దయాగ్నల్ రక్తనాళాల్లో ఉన్న క్లిష్టమైన సమస్యను కట్టింగ్‌బెలూన్ సహాయంతో పరిష్కరించి మూసుకుపోయిన దయాగ్నల్ రక్తనాళం మధ్య భాగాన్నిచిన్న బెలూన్ తో వెడల్పు చేయడం ద్వారా రక్తప్రసరణ పెరిగి అక్కడ అదనపుస్టంట్ అవసరం ఉండదన్నారు. ఎల్ ఏ డి రక్తనాళం మొదటి భాగంలో మోస్తారుఇరుకుగా ఉండటం, మిగతా భాగాల్లో ఎక్కువగా గట్టిపడ్డ మలినాలు ఉండటం వల్లమొదట బెలూన్ అక్కడికి వెళ్ళకపోవడంతో మరోసారి ఇన్ ట్రా వాస్క్యులర్అల్ట్రా సౌండ్(ఐవియుఎస్) ద్వారా లోపల ఎల్ ఎ డి రక్తనాళం గట్టి పడినట్లుగాగుర్తించి చిన్న బెలూన్ తో ముందుగా రక్తనాళాన్ని సడలించి కట్టింగ్ బెలూన్‌సహాయంతో సిద్ధం చేసి ఎల్ ఎ డి రక్తనాళాల్లో 3.0 ,38 మిల్లీమీటర్ల స్టంట్‌వేశామన్నారు. పెద్ద బెలూన్ తో స్టంట్ అవసరం మేర పెరగడానికి ఒత్తిడిపెంచామన్నారు. చివరగా చేసిన ఇన్ ట్రా వాస్క్యులర్( ఐ వియూఎస్ ) పరీక్షలోస్టంట్ బాగా తెరుచుకొని రక్తం ప్రసరించే స్థలం పూర్తిగా సరిపడా ఉందనినిర్ధారణ అయిందని చెప్పారు. దయాగ్నల్ రక్తనాళం ప్రవేశ భాగం కొంచెంఇరుకుగా కనిపించిన అది రక్తప్రసరణకు సమస్య కలిగించేదిగా లేకపోవడంతో అదనపుచికిత్స అవసరం లేదని తెలిపారు. ఈ కేసు యశోదా ఆసుపత్రి మలక్‌పేట్‌లోఅందుబాటులో ఉన్న అధునాతన కార్డియాక్ కేర్ సేవలకు, అత్యవసర హార్ట్ అటాక్‌నిర్వహణలో వైద్య బృందాల వృత్తి నైపుణ్యానికి అద్భుతమైన ఉదాహరణగానిలుస్తుందని పేర్కొన్నారు. సకాలంలో చేసిన థ్రాంబోలిసిస్, సమగ్రకార్డియాక్ మూల్యాంకనం, ఆధునిక చికిత్సల ద్వారా అత్యంత క్లిష్టతరమైన,హై-రిస్క్ గుండె సంబంధిత పరిస్థితుల్లో కూడా రోగి ప్రాణాలను కాపాడడంలోయశోదా ఆసుపత్రుల అత్యుత్తమ సేవలకు ఈ కేసు మరో నిదర్శనమనిఅన్నారు.అత్యాధునిక, అత్యవసర వైద్య సేవలు, ఐసీయూ, ఇంటర్వెన్షనల్ సర్జరీటీముల సేవలు, నిపుణులైన వైద్య బృందాలు యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ 24గంటలూ అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంతక్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని చెప్పారు. ఈసమావేశంలో మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్‌హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, అసోసియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌చిదుర, ఏ.వాసు కిరణ్ రెడ్డి ఉన్నారు

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

**కల్వకుర్తి, జనవరి 8 (నినాదం) :** వ్యవసాయ పొలంలో వరి నాటేందుకు ట్రాక్టర్ సాయంతో పొలాన్ని దున్నుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాక్టర్ డ్రైవర్ కళ్యాణం శివయ్య ట్రాక్టర్ కిందపడి మృతి చెందిన సంఘటన గురువారం ఊరుకొండ మండల పరిధిలోని మాదారం గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై కృష్ణదేవ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని మాదారం గ్రామానికి చెందిన కళ్యాణం జంగాల తిరుపతయ్య మూడో కుమారుడు కళ్యాణం శివయ్య అనే ట్రాక్టర్ డ్రైవర్ గ్రామానికి చెందిన బూజూరు మల్లేష్ అనే రైతు వ్యవసాయ పొలంలో వరి నాటేందుకు కరిగేట చేయడానికి ట్రాక్టర్ దున్నేందుకు వెళ్లి పొలం దున్నుతుండగా ప్రమాదవశత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో కళ్యాణం శివయ్య ట్రాక్టర్ కిందపడి మృతి చెందినట్లు తెలిపారు.చుట్టు ప్రక్కల పొలాల రైతులు శివయ్య ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని చూడగా



శివయ్య ట్రాక్టర్ కిందపడి మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య స్వాతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## దమ్మపేట నూతన తహసీల్దార్‌గా రామ్ నరేష్

**దమ్మపేట, జనవరి 8(నినాదం):** మండల కేంద్రంలోని రెవిన్యూ కార్యాలయంలో ఇప్పటి వరకు ఇంచార్జీ తహసీల్దార్ పనిచేస్తున్న పని చేసిన వాణి ని భద్రాచలం ఐటీడీఏ ఆఫీస్ కు బదిలీ చేస్తూ దమ్మపేట తహసీల్దార్ గా రామ్ నరేష్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు రామ్ నరేష్ దమ్మపేట తహసీల్దార్ గా పూర్తి బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఎప్పటి నుండో పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పరిష్కారం దొరుకుతుందని సంబంధిత దరఖాస్తు దారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఎస్పీ





**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం):** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిజన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి లు ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూలమొక్కలు అందజేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## సీఐ, మండల పరిషత్ అధికారిణిలను సన్మానించిన బిజెపి సర్పంచులు

**నిర్మల్ ప్రతినిధి, (ముధోల్) జనవరి 08.(నినాదం):** మండల కేంద్రమైన ముధోల్ లోని సర్కిల్ కార్యాలయంలో సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన రవీంద్ర నాయక్ ను మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేష్ బాబు, మాజీ జెడ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వచ్చిన మండల పంచాయతీ అధికారి చంద్రశేఖర్ ను సన్మానించారు. ఆరాధన ఆయుర్వేద ఆసుపత్రి వైద్యులు రాజిరెడ్డి ఇటీవలే గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడంతో ఆయనను సైతం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భైంసా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కాశీనాథ్ డీసీహెచ్ఎస్ గా పదోన్నతి పొందారు. ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొమ్మెల్ల గంగాధర్, ఆత్మ స్వరూప్, ధూమ నాయక్, మాజీ సర్పంచులు శ్యామ్ రావు, బాలేరావ్ రామచందర్, సత్యం, విజ్జేష్, ఉప సర్పంచ్, నాయకులు




## మానవత్వం, నిజాయితీకి ప్రతీకగా ఆటో డ్రైవర్ కోళ్లూరి వెంకటేశ్వర్లు

**-ఇతరులకు సహాయం చేయడమే నిజమైన సంపద అంటున్న వెంకటేశ్వర్లు**

**-వెంకటేశ్వర్లు ను ప్రశంసిస్తున్న పట్టణ ప్రజలు**



**కోదాడ,జనవరి 8(నినాదం):** కోదాడ పట్టణంలో ఆటో డ్రైవర్ కోళ్లూరి వెంకటేశ్వర్లు మానవత్వం, నిజాయితీకి ప్రతీకగా నిలుస్తున్నారు. వయస్సు మళ్లిన వృద్ధులు, నిరుపేదలు, దిక్కులేని అభాగ్యులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని గమనించిన ఆయన, ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా తన ఆటోలో ఉచితంగా ప్రయాణ సదుపాయం కల్పిస్తూ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. అంతేకాకుండా ప్రయాణికులు తన ఆటోలో మరిచిపోయిన విలువైన వస్తువులను గుర్తించి యథతథంగా తిరిగి అందజేయడం ద్వారా నిజాయితీని నిరూపించారు. ఈ క్రమంలో ఆయన చేసిన నిజాయితీ సేవలకు సంబంధిత అధికారులు ప్రత్యేకంగా ప్రశంసలు కూడా తెలియజేశారు. "ఇతరులకు సహాయం చేయడమే నిజమైన సంపద" అన్న భావనతో కోళ్లూరి వెంకటేశ్వర్లు నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తన సొంత ఖర్చులతో వృద్ధులకు వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సేవలు నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పట్టణ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## దళితుల భూములను ప్రభుత్వం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా

**నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి**

**కీసర, నాగారం డివిజన్, జనవరి 8, (నినాదం):** నాగారం డివిజన్ పరిధిలో దళితుల భూములను ప్రభుత్వం తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు, దీనిలో భాగంగా నాగారం మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ... ఎస్సీ దళితుల భూములను అన్యాయంగా గుంజుకునే ప్రయత్నం చేస్తుందని, వెంటనే తమ మొండి వైఖరిని వెనుక తీసుకోవాలని లేనిపక్షంలో ధర్నా మరింత ఉధృతం చేస్తున్నామని, ఎస్టిపిపీ వేరే చోటికి కేటాయించాలని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శీను, నాగారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు కొండబోయిన నాగరాజు యాదవ్ డిమాండ్ చేస్తూ దళితులకు మద్దతు తెలిపారు.

## కరీంనగర్‌లో ఎస్ఎన్‌ఫ్రైడ్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి సంజయ్



**కరీంనగర్, జనవరి 8(నినాదం)**కరీంనగర్ నగరం లో కిసాన్ నగర్ కార్పోరేషన్ పరిధిలో జూడియో షాపింగ్ మాల్ పైన మాల్ లో నాలుగు స్క్రీన్ లా ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ ను గురువారం కేంద్రమంత్రి బండి సంజయ్, కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ఎస్ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. నగరం లో స్మార్ట్ సిటీకి అనుగుణంగా అనేక మల్టీప్లెక్స్ లు నగరం కు వస్తున్నాయన్నారు. ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ కరీంనగర్ కు రావడం. నగర ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. మల్టీప్లెక్స్ లో సినిమాలు చూడాలంటే హైదరాబాదు లాంటి ప్రాంతాలకు వెళ్లేవారు మని మల్టీప్లెక్స్ లు మన కరీంనగర్ ప్రాంతానికి రావడం మనకెంతో గర్వకారణమని వారు తెలిపారు. నాలుగు స్క్రీన్లు ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ లో చూడడం చాలా ఆనందంగా ఉందన్నారు. యువతకు అనుకూలంగా యాజమాన్యం అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ఎస్ ఎన్ ఫ్రైడ్ మల్టీప్లెక్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు వారు తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం 9 జనవరి 2026

## మృతుడి కుటుంబానికి పలువురు సాయం



**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం) :**
గోపాల్ పేట మండల కేంద్రంలోనిచంద్రయుని గడ్డ కాలనీకి చెందిన సౌడమోని బాలయ్య ఆకస్మాత్తుగా గురువారంమృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న గోపాల్ పేట సర్పంచ్ కర్రోళ్ళ స్వప్నభాస్కర్ తక్షణమే స్పందించి మానవతా దృక్పథంతో మృతుడి కుటుంబానికి రూ.5 వేలఆర్థిక సహాయాన్ని అందించారు. ఉపసర్పంచ్ పాత్లవత్ కేశవులు సోదరుడు మన్యంనాయక్ రూ.2 వేలు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు రూ.3 వేలు, బీఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు బి.బాలరాజు రూ.2 వేల ఆర్థిక సహాయాన్ని మృతుని కుమారుడికిఅందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్నివ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల గోపాల్, గాజుల శ్రీను, కర్రోల్లబాలరాజు, సౌడమోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రయోగ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

### -ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్



**నర్సంపేట జనవరి8( నినాదం ) :**
ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్దం చేస్తూ ఫిబ్రవరి 2వ తేదీ నుండి నిర్వహించబోయే ప్రయోగ పరీక్షలకు కళాశాలలు సన్నద్దం కావాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ విద్యార్థులకు సూచించారు. గురువారం నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రయోగశాలలను పరిశీలించారు. కళాశాలలో ప్రీ–ఫైనల్ పరీక్షల తీరుతెన్నులను, విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అన్ని ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు, ఇంటర్నెట్, వైఫై, కంప్యూటర్ తదితర వసతులు కల్పించాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం ఇంగ్లీష్, సైన్స్ తదితర ప్రాక్టికల్స్ కు విద్యార్థులను సకాలంలో సిద్దపరచాలని దిశానిర్దేశం చేసారు. కళాశాలల్లో పర్యావరణ పరీక్షల రికార్డులు మరియు అంతర్గత పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్ళు తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భనలో కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్ కుమార్, ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, లైన్ ప్రవీణ్, హారిబుషన్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమదేవర జెండా పండుగ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 8 (నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గురువారం ఆదివాసి కొలవార్ (మన్నెర్ వార్) ఆత్మగౌరవం దినోత్సవం సందర్భంగా 24వ భీమదేవర జెండా పండగను ఆదివాసి కొలవార్ మన్నెర్ వార్ ఘనంగా జరుపుకున్నారు. ఆదివాసి కొలవార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్సా పోచయ్య కౌటాలలో లో భీమదేవర జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌటాల మండల కేంద్రంలో నిర్వహించే భీమదేవర పండుగకు ఇంతమంది రావడం ఆదివాసి కొలవార్ మన్నెర్ వార్ ఐక్యతకు నిదర్శనం అన్నారు. ఆదివాసీలు ఐకమత్యంగా ఉండి సమస్యలు సాధించుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం కొలవార్ మన్నెర్ వార్ లు జెండా పండుగ ద్వారా ఆత్మ గౌరవాన్ని చాటుతున్నారన్నారు. ఇదే ఒరవడిని ప్రతి సంవత్సరం కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డబ్బా బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్మా ప్రసాద్, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు డబ్బా గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి రూపేష్, తాసిల్దార్ ప్రమోద్, ఎస్సై చంద్రశేఖర్, కౌటాల సర్పంచ్ నక్క శంకర్, వివిధ గ్రామాల ఆదివాసీ సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జనవరి8 (నినాదం):**
అల్వాల్ డివిజన్ రాంనగర్ కాలనీ లోని సాయిబాబా ఆలయం లో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ముందస్తు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.నూతన ఆంగ్ల సంవత్సరం మొదటి గురువారం సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టామని ఆలయ నిర్వాహకులు వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా అల్వాల్ లోని అఖిల్ మెడికల్ జనరల్ స్టోర్ వారి నూతన సంవత్సరం డైరీ లను అతిథులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు సభ్యులు వేణు గోపాల్ (బబ్లూ), తోట దశమంత్ రెడ్డి, అడ్వకేట్ రవీందర్ రెడ్డి, మల్తుం కార్ శంకర్ , హరి కృష్ణా రెడ్డి, సురేందర్ రెడ్డి,విజయ లక్ష్మీ మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించడంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

**-వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**-రోడ్డు ప్రమాదాలతో ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మృతి**

**-కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**-బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలు పాటించాలి**

**-జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి**





వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం) రోడ్డు భద్రతా నియమాలు పాటించడంలోవనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుదామని ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి అన్నారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లారోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐడిఒసిప్రాంగణం నుండి నల్ల చెరువు వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని జిల్లాకలెక్టర్ ఆదర్శ్ సురభి, శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, జిల్లా ఎస్పీడి.సునీతా రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంభించడమే కాకుండా స్వయంగార్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డిమాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటించని వారికి తాము కూడా ఎప్పటికి సహకరించబోమని కరాఖండిగా చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించని వారిపైఅధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అధికారులు రోడ్డు భద్రతపైప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా ప్రభుత్వ సిబ్బంది కూడా ప్రతి ఒక్కరు నియమాలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలుపాటించడంలో వనపర్తి జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలుపుదామని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిరోజు రోడ్డుభద్రతపై కొంత అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ డ్రైవింగ్ కారణంగా జీవితాలను నాశనం చేసుకోకుండా ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. కాలికో, చేతికో ప్రమాదం జరిగితే కృత్రిమ అవయ వాలను అమర్చడానికివీలుంటుంది కానీ తలకు గాయా లయితే ప్రాణాలకే ప్రమాదం కాబట్టి హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. రోడ్ సేఫ్టీ పై పత్రిక విలేకరులు ప్రజలకుఅవగాహన కల్పించే విధంగా కథనాలు రాయాలన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభిమాట్లాడుతూ బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి తప్పక రోడ్డుభద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు మనం పాటించడమేకాకుండా ఎదుటివారిలో కూడా అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలకారణంగా ప్రతి నాలుగు నిమిషాలకు ఒకరు మరణిస్తున్నారని తెలిపారు. ఇటీవలకాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రోడ్డు భద్రత వారోత్సవాలను మార్చి మాసోత్సవాలుగానిర్వహిస్తున్నారన్నారు.జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల ద్వారా నిత్యంఎంతో మంది మరణిస్తున్నారని కాబట్టి ప్రజలు ప్రతి ఒక్కరూ రోడ్ సేఫ్టీపాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలకుఆధునిక ద్విచక్ర వాహనాలు కొనివ్వడమే కాకుండా వారు అత్యధిక వేగంతోవెళ్లకుండా కంట్రోల్ కూడా చేయాలన్నారు. యువత అధిక వేగం వల్ల అనర్థాలనుకొని తెచ్చుకోవద్దని సూచించారు. యువత కొంతమంది స్టైల్ కోసం హెల్మెట్ధరించకుండా నిర్లక్ష్యం చేస్తారని, ఆ పద్ధతి ప్రాణాలకే ముప్పు తెస్తుందనిచెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరు బైక్పై వెళ్లేటప్పుడు రోడ్ సేఫ్టీ రూల్స్పాటిస్తూ హెల్మెట్ ధరించి వెళ్లాలని తెలిపారు. బైక్ ర్యాలీ సందర్భంగానల్లచెరువు కట్టపై రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాలు అందరినీఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ బాలాజీ నాయక్, జిల్లారవాణా శాఖ అధికారి మానస, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, ఇతరఅధికారులు, విద్యార్థులు, యువత, తదితరులు పాల్గొన్నారు

## ఛత్రపతి శివాజీ విగ్రహ పేరుతో రాజకీయం చేయడం తగదు



**కల్వకుర్తి, జనవరి 8 (నినాదం) :** మున్సిపాలిటీ ఎన్నికల వేళ కొంత మంది మతోన్మాద రాజకీయ నాయకులు స్వాతంత్య సమరయోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ పేరుతో రాజకీయం చేయడం తగదని కల్వకుర్తి ముస్లీం జేఏసీ నాయకులు సయ్యద్ మసూద్,అబ్దుల్ సత్తార్,రేష్మబేగం లు హెచ్చరించారు.గురువారం కల్వకుర్తి పట్టణంలోని టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటు స్థలం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముస్లీం జేఏసీ నాయకులు మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రఘుపతిపేట చౌరస్తాలో స్వాతంత్ర్య సమరయోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని పేర్కొన్నారు.ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు శివాజీ విగ్రహం చుట్టూ చిరు వ్యాపారస్తులకు కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు.కల్వకుర్తి మున్సిపాలిటీలో హిందూ ముస్లీంలు కలిసిమెలిసి ఉండడం జీర్ణించుకోలేక కొంతమంది మతోన్మాద రాజకీయ నాయకులు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే ఊరుకోమని తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.ఛత్రపతి శివాజీ సైన్యాధ్యక్షుడు ఓ ముస్లీం సామాజిక వర్గానికి చెందిన వాడనే విషయాన్ని మతోన్మాద రాజకీయ నాయకులు తెలుసుకోవాలని హితవు పలికారు.ఛత్రపతి శివాజీ చరిత్ర తెలియక కొంతమంది మతోన్మాదులు కుల,మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడపాలని చేస్తున్న ప్రయత్నాలను కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు తిప్పి కొడతారనే విషయాన్ని గ్రహించాలని అన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రఘుపతిపేట చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వాతంత్ర్య సమరయోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రారంభోత్సవానికి తాము స్వచ్ఛందంగా విచ్చేస్తామని ఈ సందర్భంగా కల్వకుర్తి ముస్లీం జేఏసీ నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో మస్జిద్ మత గురువు వకీల్ మౌలానా, ముస్లీం జేఏసీ నాయకులు జనతా ఖాదర్,సలాం,కరోనా ఖాదర్,జహీర్,ఏజాస్ ఖాన్, ఖయ్యూం,షారుక్, ఇమ్రాన్,అబుబాకర్,యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సిఎంఆర్ జాప్యంపై మిల్లర్లపై చర్యలు తప్పవు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం):** జిల్లాలో పెండింగ్ సీఎమ్మార్(కస్టమ్ మిల్లింగ్ రైస్) సమర్పించడంలో జాప్యం వహిస్తున్న మిల్లర్లపైచట్టపరమైన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్హెచ్చరించారు.జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీల ప్రక్రియపై జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ గురువారం తన చాంబర్లో రైస్మిల్లర్లతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్లో ఉన్నసీఎమ్మార్ లక్ష్యాలను పూర్తి చేయడంలో జాప్యం వహిస్తున్న మిల్లర్ల తీరుపైఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.2024-25 రబీ సీజన్కు సంబంధించిమిల్లర్లు తమకు కేటాయించిన సీఎమ్మార్ లక్ష్యాన్ని నిర్దేశించిన గడువులోగావంద శాతం పూర్తి చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లింగ్లో ఆలస్యంజరగకూడదని స్పష్టం చేశారు. 2014-15 నుండి 2023-24 వరకు గత పదేళ్లకాలానికి సంబంధించి సీఎమ్మార్ అప్పగించడంలో విఫలమైన (ఐవటుబశ్రీ) మిల్లర్లు,నిబంధనల ప్రకారం 125 శాతం బియ్యాన్ని (ధ్రుశ్రీఖఅఎవ జవీ=) తక్షణమేప్రభుత్వానికి అప్పగించాలని ఆదేశించారు. పాత బకాయిలను క్లియర్ చేయడానికిఇదే చివరి అవకాశం అని పేర్కొన్నారు.నిర్ణీత గడువు ముగిసిన తర్వాత కూడాబియ్యం అప్పగించని పక్షంలో సదరు మిల్లర్లపై ప్రభుత్వ నిబంధనల ప్రకారంకఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అవసరమైతేఆర్.ఆర్ చట్టం కింద రికవరీ చర్యలు చేపడతామని, మిల్లులను సీజ్ చేస్తామనిస్పష్టం చేశారు. డెలివరీ చేసే బియ్యం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగాఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు దీనిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వానికి రావాల్సిన బియ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తేసహించేది లేదని, మిల్లర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి సకాలంలో డెలివరీలుపూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి,సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా గట్టు స్వామి



**మహదేవపూర్ జనవరి 8, (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడిగా మహాదేవపూర్ మండలం బెగ్లూర్ కు చెందిన పేర్ని గట్టు స్వామి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన పద్మశాలి కుల సంఘం సమావేశానికి రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కామార్థపు మురళి, ప్రధాన కార్యదర్శి రాచర్ల రామచందర్ రావు ల సమక్షంలో జిల్లా నూతన బాడిని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా క్యాతం సతీష్ కుమార్,ఉపాధ్యక్షుడు గట్టు స్వామి , తో పాటు బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారావు, పద్మశాలి కుల సంఘం నాయకులు కట్కం అశోక్, మాచర్ల అరుణ్, కిరణ్, సమ్మయ్య, రాజమల్లు తోపాటు పలువురు కుల సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో ఉరి వేసుకుని మహిళా ఆత్మహత్య



**దమ్మపేట, జనవరి 8(నినాదం):**
కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరి వేసుకొని మహిళా మృతి చెందిన ఘటన మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై సాయికిషోర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మొద్దులగూడెం గ్రామానికి చెందిన మిద్దె వెంకటలక్ష్మి 28, భార్య భర్తల మధ్య జరిగిన కుటుంబ కలహాలతో క్షణికావేశానికి లోనై ఈ నేపథ్యంలో గురువారం ఇంటిలో ఎవరు లేని సమయంలో మధ్యాహ్నం ఒంటి గంటకు వారు నివాసముంటున్న ఇంటి వెనక చెక్క దూలానికి చున్నీ సాయంతో ఉరి వేసుకుని మృతి చేందింది. మృతురాలి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి



**కల్వకుర్తి, జనవరి 8 (నినాదం):**
గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మార్చాల సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మార్చాల గ్రామంలో పారిశుధ్య పనులను సర్పంచ్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చాను. ప్రజలు ఆశీర్వదించి తనని ఎన్నికల్లో గెలిపించారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తానని అలాగే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడటం కోసం, మురుగు కాల్వలను శుభ్రం చేయడం, చెత్తాచెదారం తొలగించడం వంటి పనులను చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు కిషోర్, సికిందర్, పర్వత రెడ్డి, సుమంత రాజశేఖర్, డొక్క రంజిత మల్లేష్, స్వాతి బాల్ రాజు, అక్షయ విశ్వేశ్వర్, అనురాధ జంగయ్య, అలివేల జంగమయ్య, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## డివిజన్లోని ప్రజా సమస్యలను పరిష్కరించండి

### -కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**అల్వాల్, జనవరి 8( నినాదం) :** అల్వాల్ డివిజన్ లోని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కార్పోరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి గురువారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి క ర్ణన్ కలసి డివిజన్ లోని పలు ప్రజా సమస్యలపై వినతి పత్రము అందజేశారు. ముఖ్యంగా చిన్న రాయిని చెరువు. కొత్తచెరువు లలో గుర్రపు డెక్క వల్ల కాలనీలలో దోమల బెడద దోమల నియంత్రణ చేయాలని. బండ బస్తి ప్రాంతంలో వినియోగం లేని నీటి ట్యాంకు కూల్చివేత. దోబీ ఘాట్ లో బోర్వెల్ మరమ్మతులు చేపట్టాలని వినతి పత్రంలో కోరారు

## ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయండి

### -మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటపల్లి శంకర్



**జవహర్ నగర్, జనవరి 8 ( నినాదం) :** తారీకున ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి తోటపల్లి శంకర్ అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు దాటిన సందర్భంగా జవహర్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి అధ్యక్షతన జరగగా, ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటపల్లి శంకర్ హాజరై ప్రసంగిస్తూ ఖమ్మం లో జరిగే వంద సంవత్సరాల గొప్ప బహిరంగ సభను ప్రజలంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించాలని సూచించారు. స్వచ్ఛందంగా భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలలో పాల్గొని కమ్యూనిస్టుల నినాదాన్ని ఈ దేశానికి ప్రపంచానికి చాటి చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. దేశాన్ని రక్షించే నిజమైన సేవకులుగా కమ్యూనిస్టుల బాధ్యత అని.ఇకనైనా ఎన్నికల విధానాన్ని కొంత మార్పు తీసుకురావాలని తెలిపారు.ఈ దేశంలో ఓటు హక్కు ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయి. నిజమైన కార్మికుల పక్షాన పేదల పక్షాన బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఈనెల 18న జరిగే భారీ బహిరంగ సభకు ప్రజానీకం సన్నద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. నిమ్మల నరసింహులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి. స్వరూప నాయక్, ఏ ఐ టి యు సి మండల అధ్యక్షులు ఏ ఎల్లయ్య. మహిళా సంఘం మండల అధ్యక్షురాలు కోదాసు జయమ్మ, సిపిఐ కీసర మండల సహాయ కార్యదర్శి వి. రవి నాయక్, బి కే యం యు మండల అధ్యక్షుడు గంగారం, డి .మల్లిక తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# నాచారం డివిజన్‌కు ఎంపీ లాడ్స్ నిధులు

## ఈటల రాజేందర్ కి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**కాప్రా, జనవరి 8 ( నినాదం ) :**

నాచారం సర్కిల్ నాచారం డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు కొమ్మగళ్ళ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎంపీ లాడ్స్( పార్లమెంట్ సభ్యుల నియోజకవర్గ అభివృద్ధి నిధుల పథకం) నుండి నాచారం డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనుల కోసం 70 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు గాను ఉప్పల్‌లోని అన్ని డివిజన్‌ల కంటే నాచారం డివిజన్‌కు అత్యధిక నిధులు కేటాయించినందుకు క్యాంపు కార్యాలయంలో కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాచారం డివిజన్‌లో చేపట్టాల్సిన మూడు అభివృద్ధి పనుల గురించి విన్నవించగా ఎంపీ వాటిపై సానుకూలంగా స్పందించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై, స్థానిక సమస్యలపై పోరాడాలి. అటువంటి పోరాటాల్లో మీ వెంట నేను ఎల్లప్పుడూ ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, కాటిపల్లి రవీందర్ రెడ్డి, మల్క ప్రకాష్, రవికాంత్, పాదం వెంకటేష్, ఉదయకిరణ్ రెడ్డి, వెంకటేశ్వర్లు, యువ నాయకులు బాలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతా

## నల్గొండ పర్యటనలో రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి జనవరి 8( నినాదం)**

సమస్యలు లేని పట్టణంగా నల్గొండ ను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్డు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు . గురువారం అయన నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్-2 పథకం కింద కోటి నలభై ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 1100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60000 వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీ కరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో 50 లక్షల రూపాయల టీ ఏ టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించిన ఎస్ ఈ-2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. 68.83 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాలలో నల్గొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని , రాష్ట్ర ముఖ్యమంత్రి ,మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్గొండ పట్టణంలో 272 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, 53 కోట్ల





రూపాయలతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగుతున్నాయని, మరో 109 కోట్లతో సి సి రోడ్లు, 9 కోట్ల రూపాయలతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందని ,అందులో భాగంగా గురువారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే 900 కోట్ల రూపాయలతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, అలాగే బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ,ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్గొండ ను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో నల్గొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని అన్నారు. కార్పొరేషన్ కావడం వల్ల నల్గొండకు రాష్ట్ర ప్రభుత్వం నుండే కాకుండా కేంద్రం ద్వారా నిధులు వస్తాయని, నల్గొండ టౌన్ ను మోడల్ టౌన్ గా చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. 27 కోట్ల రూపాయలతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నల్గొండ పట్టణాన్ని సమస్యలు లేని పట్టణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు . రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా 60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని ,20వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు.మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు,ఫ్యాన్,బొమ్మలు మంజూరు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బాగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు ఉన్నారు.

# యూరియా కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 8 (నినాదం)**

యూరియా విక్రయ కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కొత్తకోట మండలం పామాపురం, అప్పరాల ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం సందర్శించి యూరియా విక్రయ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా పంపిణీ చేసే ప్రతి విక్రయ కేంద్రం వద్ద అక్కడికి వచ్చే రైతుల కోసం షామియానాతో పాటు కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా యూరియా కొనుగోలు కోసం వచ్చే రైతులను ఎక్కువ సేపు వేచి ఉంచనీయకుండా త్వరగా వారికి కావాల్సిన యూరియా ఇచ్చి పంపే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులకు యూరియా విక్రయించినప్పుడు సంబంధిత రిజిస్టర్లలో వారి పాస్ బుక్ వివరాలతో పాటు ఎంత విక్రయిస్తున్నారనే సమాచారాన్ని కూడా నమోదు చేయాలన్నారు. ఆధార్ కార్డు, పాస్ పుస్తకం ఆధారంగా





పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి యూరియా సేల్ పాయింట్ వద్ద వ్యవసాయ శాఖ తరపున తప్పనిసరిగా ఒక ఏఈఓ ను కేటాయించి పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి యూరియా విక్రయ కేంద్రాల వద్ద అక్కడ యూరియా నిల్వకు సంబంధించిన బోర్డు ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతోపాటుగా సమీపంలోని ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణాలలో ఎక్కడ ఎంత స్టాకు ఉందని వివరాలను కూడా బోర్డుపై ఏర్పాటు చేయాలన్నారు.

**బస్తీ దవాఖాన భవనాన్ని వారం రోజుల్లో పూర్తి చేయాలి**

కొత్తకోట మండల కేంద్రంలో ఆత్మకూర్ రహదారిలో నూతనంగా నిర్మిస్తున్న బస్తీ దవాఖాన భవన నిర్మాణ పనులను కలెక్టర్ గురువారం పరిశీలించారు. నిర్మాణం చివరి దశకు చేరుకున్న బస్తీ దవాఖాన భవనాన్ని పనులు వారం రోజుల్లోగా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసి భవనాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా తీర్చిదిద్దాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి దామోదర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు

# ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





## డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడం పట్ల ఆగ్రహం

**ఆర్మూర్, జనవరి 8 (నినాదం)**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అవుట్ పేషంట్,ఇన్ పేషంట్ విభాగాలను,ఆపరేషన్ థియేటర్,శస్త్ర చికిత్స వార్డు,రిసెప్షన్ సెంటర్ తదితర వాటిని సందర్శించి వాటి పనితీరును పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ ను తనిఖీ చేసి,విధుల్లో ఉన్న వైద్యులు,సిబ్బంది హాజరు గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైనా అత్యవసర వైద్యం కోసం ఆసుపత్రికి వస్తే ఎలా అని సిబ్బందిని నిలదీశారు. ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,వైద్యులు,సిబ్బంది అందరూ విధుల్లో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు జరుపుతానని, నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు.వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు. వైద్యులు, సిబ్బంది సరిపడా సంఖ్యలో ఉన్నారా,ఔషధాలు పూర్తి స్థాయిలో ఉన్నాయా అని ఆరా తీశారు. స్థానికంగా నెలకు సగటున ఎన్ని సాధారణ ప్రసవాలు చేస్తున్నారు. సిజేరియన్లు ఇక్కడే అవుతున్నాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ ఉన్నారు.

# భర్త మహాశయులకు విజ్ఞప్తితో వస్తోన్న రవితేజ

'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అంటూ ఈ సంక్రాంతికి సందడి చేయడానికి రవితేజ సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందిన ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలు. జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇద్దరి భామల మధ్య నలిగిపోతోన్న వ్యక్తిగా రవితేజ తన మార్క్ కామెడీతో అలరిస్తున్నారు. ఇటీవల వరుస పరాజయాలతో ఉన్న రవితేజ ఇప్పుడు ఈసినామపై ఆశలు పెట్టుకున్నారు. ఇది విజయవంతం కావాలని కోరుకుంటున్నాడు.





# నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్

## ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ

మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా 'స్పిరిట్' డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, 'ది రాజాసాబ్'లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. 'నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట 'డార్లింగ్' చేశా. 'ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద'ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడిరది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ`మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో 'ది రాజాసాబ్'గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు 'ది రాజాసాబ్' ఓకే చేశాం'అని ప్రభాస్ చెప్పారు.

# చీకటిలో శోభిత

NINADAM CINEMA

స్టార్ హీరోయిన్ శోభిత ధూళిపాళ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఈ చిన్నది తెలుగు అమ్మాయే అయినప్పటికీ బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా రాణించింది. అలాగే తెలుగు లోకూడా మంచి మంచి సినిమాలు చేసి హీరోయిన్‌గా మంచి గుర్తింపు సంపాదించుకున్నది. ఇక అక్కినేని హీరో నాగ చైతన్యతో ప్రేమలో పడి మ్యారేజ్ కూడా చేసుకుంది. అయితే మ్యారేజ్ అయినప్పటి నుంచి కొత్త సినిమా అనౌన్స్ చేయలేదు. ఈ క్రమంలో పెళ్లైనా వన్ ఇయర్‌కు గుడ్ న్యూస్ చెప్పింది. నాగచైతన్యతో పెళ్లి తర్వాత శోభిత ధూళిపాళ కొత్త సినిమా చేయబోతున్నట్లు తెలిపింది. ఇక ఈ సినిమాకు 'చీకటిలో' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అయితే ఈ మూవీ డైరెక్ట్ అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో జనవరి 23 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ్, హిందీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ మేరకు శోభిత ధూళిపాళ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇక పోస్టర్‌లో.. శోభిత రేడియో జాకీ లా కనిపిస్తుంది. ఆమె వెనకాల ఇన్వెస్టిగేషన్‌కి సంబంధించిన సెటప్ ఉంది. దీంతో చీకటిలో సినిమా థ్రిల్లర్ జానర్ అని తెలుస్తుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# మన శంకర్ వరప్రసాద్ గారు నుంచి హుక్‌స్టెప్ సాంగ్



చిరంజీవి కథానాయకుడి అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మన శంకరవరప్రసాద్‌గారు'. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రంలో 'హుక్ స్టెప్' సాంగ్‌ను విడుదల చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈ సాంగ్‌ను టెలికాస్ట్ చేయగా, అభిమానులే కాదు, వెంకటేశ్, అనిల్ రావిపూడి కూడా ఈ పాటకు డ్యాన్స్ వేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన ఈపాటను బాబా సెహగల్ ఆలపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం నుంచి వచ్చిన పాటల్లో ఇదే హైలైట్ కావడం గమనార్హం. అంతేకాదు, సోషల్‌మీడియాను కూడా ఓ ఊపు ఊపేయడం ఖాయం.





# ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా

మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్` త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ' కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ 'త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787